# క్రైమ్ మిర్రర్®

Voice of Anti Corruption

హైదరాబాద్
7-9-2026
వెల: రూ.5/-
పేజీలు: 10+10
సంపుటి:16
సంచిక: 165

PUBLISHED FROM HYDERABAD CIRCULATED BY RANGAREDDY, NALGONDA, KHAMMAM, KARIMNAGAR, WARANGAL, MAHABOOBNAGAR, MEDAK, NIZAMABAD, ADILABAD


కొండా దంపతులు అనుకున్నంత పని అయ్యింది. వారిని భరించేందుకు ఏ పార్టీ కూడా ముందుకు రాని పరిస్థితి.. దీనికి గత అనుభవాలు, ప్రస్తుతం జరిగిన పరిణామాలే కారణం. ఆ దంపతులు ముందుగా కాంగ్రెస్ పార్టీలో పని చేశారు. ఆ పార్టీ ముఖ్యమంత్రిని విభేదించి మరి వైయస్సార్ కాంగ్రెస్ పార్టీలో చేరిపోయారు.



## బిజెపిలోకి నో ఛాన్స్!

కొండా దంపతులను చెత్త తో పోల్చిన సీనియర్ నేత మురళీధర్ రావు

తీవ్రంగా వ్యతిరేకిస్తున్న ఉమ్మడి వరంగల్ భారతీయ జనతా పార్టీ నేతలు

కమలం పార్టీలో చేరిన గౌరవం దక్కేలా లేదు

క్రైమ్ మిర్రర్, తెలంగాణ బ్యూరో: అక్కడ అధినేత జగన్మోహన్ రెడ్డిని విభేదించి గులాబీ పార్టీలోకి వచ్చారు. ఇక్కడ కెసిఆర్ నాయకత్వాన్ని వ్యతిరేకించి రేవంత్ పంచన చేరారు. ఆయనను వ్యతిరేకించి మంత్రి పదవిని పోగొట్టుకున్నారు. మీసం మేలేసి కొండా మురళి అయితే తమకు చాలా భవిష్యత్తు ఉందంటూ సంకేతాలు ఇచ్చారు. కానీ గులాబీ పార్టీ వద్దు

- మిగతా 3వ పేజీలో

# అసెంబ్లీ వేదికగా పొలిటికల్ ఫైట్..

**నేటి నుంచి వర్షాకాల సమావేశాలు.. కీలక చర్చలకు అసెంబ్లీ రెడీ**

నేటి నుంచి ప్రారంభం కానున్న శాసనసభ, శాసనమండలి వర్షాకాల సమావేశాలు

ప్రజా సమస్యలు, ప్రభుత్వ నిర్ణయాలపై సభలో హోరాహోరీ చర్చకు అవకాశం

అధికార, విపక్షాల అంశాలతో సమావేశాలపై రాజకీయ ఉత్కంఠ

భద్రతతోపాటు శాఖల సమన్వయంపై ఉన్నతాధికారుల ప్రత్యేక దృష్టి

ప్రజా సమస్యలపై చర్చించేందుకు తెలంగాణ అసెంబ్లీ వేదిక సిద్ధమైంది. శాసనసభ, శాసనమండలి వర్షాకాల సమావేశాలు నేడు ప్రారంభం కానున్న నేపథ్యంలో సభా నిర్వహణకు అవసరమైన ఏర్పాట్లపై ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించింది.



2లో



2లో

## కవిత కన్నెర్ర!

ఓ కానిస్టేబుల్ అనుచిత, అసభ్యకర వ్యాఖ్యలు

సస్పెన్షన్ వేటు వేసిన తెలంగాణ ప్రభుత్వం

పూర్తిగా వేటు వేయాలని తెలంగాణ రక్షణ సేన అధ్యక్షురాలు డిమాండ్

**క్రైమ్ మిర్రర్, తెలంగాణ బ్యూరో**

తెలంగాణ రాజకీయాల్లో ఓ సరికొత్త అంశం తెరపైకి వచ్చింది. తెలంగాణ రక్షణ సేన అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత పై ఓ కానిస్టేబుల్ సోషల్ మీడియాలో అసభ్య



## కౌశిక్ రెడ్డి పదవి క్షేమమేనా?

ఎథిక్స్ కమిటీ ఎదుటకు హాజరుకాని హుజురాబాద్ ఎమ్మెల్యే పాడి

ఆరు వారాలపాటు సమయం కావాలని లేఖ

రాజకీయ, న్యాయపరమైన వ్యూహం అంటున్న విశ్లేషకులు

**క్రైమ్ మిర్రర్, తెలంగాణ బ్యూరో:** ఇప్పుడు తెలంగాణ రాజకీయాల్లో హుజురాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి హాట్ టాపిక్ అవుతున్నారు. తెలంగాణ శాసనసభ ఎథిక్స్ కమిటీ ఇచ్చిన నోటీసులకు ఆయన సమాధానం చెప్పలేదు.

2లో



## గులాబీ గూటికి మహిపాల్ రెడ్డి!

కాంగ్రెస్ లోకి వచ్చినట్టే వచ్చి తిరిగి మాతృ పార్టీలోకి

అధికార పార్టీకి గట్టి షాక్

పటాన్చెరు ఎమ్మెల్యేను తిరిగి కలిపేసుకున్న భారత రాష్ట్ర సమితి

మిగతా 3లో

## కోమటిరెడ్డి యూ టర్న్!

కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి భయపడుతున్నారా? కొండా సురేఖ పై చర్యలతో వెనుకడుగు వేశారా?? తొందరపడితే తనపై కూడా వేటు ఖాయం అని అంచనాకు వచ్చారా? అందుకే సీఎం రేవంత్ తో సర్దుబాటుకు ప్రయత్నిస్తున్నారా? అంటే అవుననే సమాధానం వినిపిస్తోంది. జరుగుతున్న పరిణామాలు కూడా అలానే ఉన్నాయి.

సీఎం రేవంత్ రెడ్డితో సంధి

కొండా సురేఖ పై వేటుతో మారిన సీన్

కనిపించని మునుపటి దూకుడు

**క్రైమ్ మిర్రర్, తెలంగాణ బ్యూరో**

ప్రధానంగా మంత్రి పదవిపై గురిపెట్టిన కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి చాలా రకాల విన్యాసాలు చేశారు. కానీ ఇప్పుడు కొండా సురేఖ పై వేటు పడడంతో వెనక్కి తగ్గాల్సిన అనివార్య పరిస్థితి ఎదురైంది.



2లో

## వణికిస్తున్న నకిలీ హిజ్రాలు!

బెంబేలెత్తిపోతున్న భాగ్యనగరం ప్రజలు

శుభకార్యాల నాడు బలవంతపు వసూళ్లు

ఇవ్వకపోతే భౌతిక దాడులు

కట్టడి చేయాలని పోలీసులకు విజ్ఞప్తి

**క్రైమ్ మిర్రర్, హైదరాబాద్:** సాధారణంగా హిజ్రాలు అంటేనే బలవంతపు వసూళ్లు, ఒక రకమైన అరాచకాలు అన్న అపవాదు ఉంది. మరి ఆ హిజ్రాల్లో నకిలీలు ప్రవేశిస్తే ఎలా ఉంటుందో ఒక్కసారి ఊహించండి.

## ధర్నాలు మాని అసెంబ్లీకి రండి..

సమాధానం చెప్పేందుకు మేం సిద్ధం: శ్రీధర్‌బాబు


బీఆర్ఎస్ నాయకత్వం దిశానిర్దేశం కోల్పోయిందన్న శ్రీధర్ బాబు

ఎన్నికల్లో ఇచ్చిన ప్రతిఒక్క హామీని కాంగ్రెస్ ప్రభుత్వం నిలబెట్టుకుంటోందని వెల్లడి

బీఆర్ఎస్ పాలనలో ఒక్క కొత్త రేషన్ కార్డు కూడా ఇవ్వలేదని విమర్శ



తెలంగాణలో ప్రతిపక్ష బీఆర్ఎస్ నాయకత్వం పూర్తిగా దిశానిర్దేశం కోల్పోయి




## తెలంగాణలో ఎమ్మెల్సీ ఎన్నికల సందడి!

శాసనమండలిలో ఆరు స్థానాలు ఖాళీ

పట్టభద్రులు రెండు, గవర్నర్ కోటా కింద నాలుగు

అధికార పార్టీలో ఆశావహులు అధికం

ప్రయత్నాలు ముమ్మరం

క్రైమ్ మిర్రర్, తెలంగాణ బ్యూరో: తెలంగాణలో ఎమ్మెల్సీ ఎన్నికల సందడి మొదలైంది. త్వరలో ఆరు ఎమ్మెల్సీ స్థానాలు ఖాళీ కాబోతున్నాయి. గవర్నర్ కోటాలో 4, పట్టభద్రుల కోటాలో రెండు స్థానాలు ఖాళీ అవనున్నాయి. వాటి స్థానంలో ఉప ఎన్నిక అనివార్యం. దీంతో మరోసారి సందడి నెలకొంది తెలంగాణలో.

- మిగతా 3వ పేజీలో

# కౌశిక్ రెడ్డి పదవి క్షేమమేనా?

కమిటీ ముందు హాజరు కాలేదు. సెప్టెంబర్ 5వ తేదీ నాటికి కమిటీ ముందుకు హాజరై ప్రత్యక్షంగా లేదా లిఖితపూర్వకంగా వివరణ ఇవ్వాలని ఆయనకు సమాచారం ఇచ్చారు. కానీ ఆయన కమిటీ ముందుకు హాజరు కాకుండా ఆరు వారాల గడువు కావాలని కోరుతూ లేఖ పంపారు. తనపై వచ్చిన ఆరోపణలకు సంబంధించి పూర్తి వీడియో ప్రొసీడింగ్స్, ప్రతిపక్ష బెంచీల కెమెరా దృశ్యాలు తమకు అందిస్తేనే సరైన వివరణ ఇవ్వగలనని.. పైగా రాబోయే అసెంబ్లీ సమావేశాల దృష్ట్యా సమయం సరిపోదు అని తన లేఖలో ప్రస్తావించారు. దీంతో ఈ అంశం మరోసారి చర్చకు దారితీసింది.

**సభలో వికృత చేష్టలు..**

శాసనసభ బడ్జెట్ సమావేశాల సందర్భంగా సభలో జరిగిన తీవ్రమైన వాగ్వాదమే ఈ వివాదానికి మూలం. మైనింగ్ తో పాటు ఇతర అంశాలపై విమర్శలు గుప్పిస్తున్న అధికారపక్ష ఎమ్మెల్యే కడియం శ్రీహరి పై కౌశిక్ రెడ్డి తీవ్రంగా విరుచుకుపడ్డారు. ఆయనపై వికృత విన్యాసాలు చేస్తూ.. చేతులతో తుపాకీల గురిపెడుతూ బెదిరింపులకు పాల్పడ్డారు. సభలో గౌరవ సభ్యుడిని ఈ రీతిలో భయభ్రాంతులకు గురిచేయడం శాసనసభ మర్యాదలకు, ఎథిక్స్ కు తీవ్ర విరుద్ధమని స్పష్టం చేస్తూ కాంగ్రెస్ ఎమ్మెల్యేలు స్పీకర్ గడ్డం ప్రసాద్ కు ఫిర్యాదు చేశారు. దీంతో ఈ అంశాన్ని స్పీకర్ ఎథిక్స్ కమిటీకి పంపించారు.

**స్పీకర్ కు సిఫారసు**

**తదుపరి సమావేశంలో..**

ఇంకోవైపు ఎథిక్స్ కమిటీకి కౌశిక్ రెడ్డి గడువు కోరడం వెనుక రాజకీయ, న్యాయపరమైన వ్యూహాలు ఉన్నాయి. త్వరలో శాసనసభ సమావేశాలు ప్రారంభం కానున్నాయి. వెంటనే కమిటీ ముందు హాజరైతే ఏదైనా కఠిన చర్య, సస్పెన్షన్ విధిస్తే సమావేశాలకు దూరమవ్వాల్సి వస్తుంది. అందుకే వీడియోలు, ఆధారాలు సమర్పించాలని కోరడం ద్వారా సమయాన్ని పొడిగించు కోవాలని ఆయన ప్రయత్నిస్తున్నారు. మరోవైపు ఎథిక్స్ కమిటీ చైర్మన్ రేవూరి ప్రకాష్ రెడ్డి ఆధ్వర్యంలో ఎమ్మెల్యేల బృందం తదుపరి సమావేశంలో కౌశిక్ రెడ్డి పంపిన లేఖపై ఒక నిర్ణయం తీసుకోనుంది.

అయితే తాజాగా ఎథిక్స్ కమిటీ ముందు హాజరు కాలేదు పాడి కౌశిక్ రెడ్డి. తనకు సమయం కావాలని తిరిగి లేఖ పంపడం కూడా మళ్లీ సీరియస్ అంశంగా మారింది. అయితే నేరుగా ఎథిక్స్ కమిటీ ఆయన సభ్యత్వాన్ని రద్దు చేయడం కంటే.. సభా ధిక్కారం, అనుచిత ప్రవర్తన కింద తీవ్రమైన డిసిప్లినరీ యాక్షన్ ను అసెంబ్లీకి సిఫారసు చేసే పరిస్థితి కనిపిస్తోంది. ఒకవేళ ఎథిక్స్ కమిటీ తుది నివేదిక సమర్పిస్తే.. రాబోయే సమావేశాల్లో ఆయనను దీర్ఘకాలం పాటు అసెంబ్లీ నుంచి సస్పెండ్ చేసే అవకాశం ఉంది.

# తెలంగాణలో ఎమ్మెల్సీ ఎన్నికల సందడి!




మరోవైపు కాంగ్రెస్ పార్టీలో ఆశావహుల సంఖ్య రోజురోజుకు పెరుగుతోంది. ఎవరి ప్రయత్నాల్లో వారు ఉన్నారు.

**పోటా పోటీ తప్పేలా లేదు...**

గవర్నర్ కోటా కింద ఎమ్మెల్సీ ఎన్నికలకు సంబంధించి అధికార పార్టీ ముద్ర ఉంటుంది. కాంగ్రెస్ పార్టీ సిఫారసు చేసే వారికి పదవులు దక్కుతాయి. కానీ వరంగల్ -నల్గొండ-ఖమ్మం పట్టభద్రుల స్థానంతో పాటు హైదరాబాద్ - రంగారెడ్డి పట్టభద్రుల స్థానం మాత్రం హాట్ టాపిక్ గా మిగలనున్నాయి. అధికార కాంగ్రెస్తో పాటు విపక్ష భారత రాష్ట్ర సమితి తమ అభ్యర్థులను బరిలో దించనుంది. వీరితోపాటు ప్రజాసంఘాల నుంచి సైతం పెద్ద ఎత్తున అభ్యర్థులు పోటీ చేసే అవకాశం ఉంది. కచ్చితంగా ఇది కాంగ్రెస్ పార్టీకి ఒక పరీక్ష లాంటిది. ఆ రెండు స్థానాలను కైవసం చేసుకోవాల్సిన అవసరం ఉంది.

**పట్టభద్రుల స్థానాల్లో..**


తెలంగాణ శాసనమండలిలో గోరటి వెంకన్న, బొగ్గరపు దయానంద్, బసవరాజు సారయ్యల పదవీకాలం నవంబర్ 14తో ముగియనుంది. శాసనమండలిలో ప్రతిపక్ష నేతగా ఉన్న సిరికొండ మధుసూదనాచారి పదవీకాలం డిసెంబర్ 13 తో ముగుస్తుంది. అదే సమయంలో పట్టభద్రుల స్థానంలో సురభి వాణిదేవి, చింతపండు నవీన్ అలియాస్ తీన్మార్ మల్లన్న పదవీకాలం కూడా ముగుస్తుంది. అయితే పట్టభద్రుల స్థానానికి సంబంధించిన ఆశావహులు ఇప్పుడే ప్రయత్నాలు మొదలుపెట్టారు. ప్రధానంగా వరంగల్, నల్గొండ,ఖమ్మం పట్టభద్రుల నియోజకవర్గం నుంచి అవకాశం కోసం కాంగ్రెస్ నుంచి గుత్తా సుఖేందర్ రెడ్డి కుమారుడు అమిత్ రెడ్డి, సీనియర్ జర్నలిస్టు పీవీ శ్రీనివాస్, నల్గొండ డిసిసి అధ్యక్షుడు పున్న కైలాస్, చనగాని దయాకర్, ఇందిరా వంటి వారు పోటీపడుతున్నారు. భారత రాష్ట్ర సమితి నుంచి గతంలో ఓడిపోయిన ఏనుగుల రాకేష్ రెడ్డి మరోసారి పోటీకి సిద్ధమవుతున్నారు.

**గవర్నర్ కోటాలో..**

హైదరాబాద్- రంగారెడ్డి- మహబూబ్నగర్ పట్టభద్రుల నియోజకవర్గం నుంచి కాంగ్రెస్ తరపున పోటీ చేసేందుకు పిపిసిసి అధికార ప్రతినిధి హర్షవర్ధన్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యే సంపత్ కుమార్, సామ రామ్మోహన్ రెడ్డి, టీ షాట్ చైర్మన్ వేణుగోపాల్ రెడ్డి, శివసేనారెడ్డిలు తమ ప్రయత్నాలు చేస్తున్నారు. అన్నింటికీ మించి గవర్నర్ కోటాలో ఎమ్మెల్సీలుగా దక్కించుకు నేందుకు నేతలు క్యూ కడుతున్నారు.

# వణికిస్తున్న నకిలీ హిజ్రాలు!

(మొదటి పేజీ తరువాయి)



గ్రేటర్ హైదరాబాద్ పరిధిలో నకిలీ హిజ్రాలు ఇప్పుడు రాజ్యమేలుతున్నారు. వారి అరాచకాలతో పాటు బలవంతపు వసూళ్లు రోజుకు హద్దు దాటుతున్నాయి. ఇంట్లో శుభకార్యం, వివాహం, గృహప్రవేశం, వ్యాపార ప్రారంభోత్సవం ఉందంటే చాలు.. వేలాది రూపాయలు ఇవ్వాలంటూ డిమాండ్ చేస్తున్నారు. వీరంగం సృష్టిస్తున్నారు. ఇవ్వని పక్షంలో బూతులు తిడుతూ శాపనార్థాలు పెడుతున్నారు. దీంతో శుభకార్యం చేయాలంటే భాగ్యనగరం ప్రజలు ఇప్పుడు బెంబేలెత్తిపోతున్నారు. వేడుకల్లో సంతోషంగా ఉండాల్సిన కుటుంబాలు వీరి బెదిరింపులు, దోపిడీకి భయపడిపోతున్నారు.

**ఒక మాఫియాగా..**

ఇటీవల నగరంలో క్రాస్ డ్రెస్సర్లు.. మగవారు సైతం హిజ్రాల వేషధారణలో వచ్చి రోడ్లు, ట్రాఫిక్ సిగ్నల్స్, షాపుల వద్ద వ్యాపారులను, దారిన పోయే వారిని వేధిస్తున్నారు. వేడుకల సమయంలో లక్షల్లో డిమాండ్ చేయడం.. ఇవ్వకపోతే దాడులకు దిగడం వంటి ఘటనలు పెరిగిపోవడంతో హైదరాబాద్ వాసులు తీవ్ర భయాందోళనకు గురవుతున్నారు. నకిలీ హిజ్రాలు మాఫియా ముఠాలుగా ఏర్పడి ప్రైవేటు ప్రాంతాలను విభజించుకుని మరి ఈ దందా నడుపుతున్నారని ఆరోపణలు ఉన్నాయి. అయితే వీరి కట్టడికి ఎలాంటి చర్యలు తీసుకోకపోవడంతో వారి ఆగడాలు శృతిమిస్తున్నాయి. నకిలీ హిజ్రాల గ్యాంగులు ముఠాలుగా ఏర్పడి ప్రజలను తీవ్ర ఇబ్బందులు పెడుతున్నాయి.

**పోలీసుల కఠిన చర్యలు..**

అయితే నకిలీ హిజ్రాలపై వరుస ఫిర్యాదులతో నగర పోలీసు యంత్రాంగం చర్యలు చేపడుతోంది. సిటీ పోలీస్ కమిషనర్ సజ్జనార్, ఇతర ఉన్నతాధికారులు కమ్యూనిటీ ప్రతినిధులతో సమావేశాలు నిర్వహించి. శుభకార్యాల వద్ద బలవంతపు వసూళ్లు, వేధింపులకు దిగితే కఠిన చర్యలు తప్పవని.. క్రిమినల్ కేసులు నమోదు చేస్తామని హెచ్చరికలు జారీ చేస్తున్నారు. చట్టాన్ని చేతిలోకి తీసుకుని పౌరులను భయాందోళనకు గురి చేసే ఎవరైనా జైలుకు పంపుతామని హెచ్చరిస్తున్నారు. అయితే కేవలం హెచ్చరికలకు పరిమితం కాకుండా ప్రతి పోలీస్ స్టేషన్ పరిధిలో ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేసి.. వారి ఆగడాలను నియంత్రించాలని భాగ్యనగరవాసులు కోరుతున్నారు.

# కవిత కన్నెర్ర!



పదజాలంతో దూషించారు. లైంగిక ఆరోపణలు, అసభ్యకరమైన వ్యాఖ్యలు చేశారు. దీనిపై స్పందించిన తెలంగాణ ప్రభుత్వం ఆయనపై సస్పెన్షన్ వేటు వేసింది. అయితే దీనిపై తెలంగాణ రాజకీయాల్లో సోషల్ మీడియా వేదికగా పెద్ద దుమారం నడుస్తోంది. అయితే తనపై లైంగిక, అసభ్యకరమైన వ్యాఖ్యలు చేసిన పోలీస్ కానిస్టేబుల్ పై కఠిన చర్యలు తీసుకోకపోతే కాంగ్రెస్ ప్రభుత్వం పై అంతర్జాతీయ స్థాయిలో పోరాటం చేస్తానని కల్వకుంట్ల కవిత ప్రకటించారు. తనపై అసభ్యకర కామెంట్లు చేసిన వ్యక్తిపై కేవలం సస్పెన్షన్తో సరిపెట్టకుండా.. తక్షణమే క్రిమినల్ కేసులు నమోదు చేసి అరెస్టు చేయాలని ఆమె డిమాండ్ చేస్తున్నారు.

**కానిస్టేబుల్ హాట్ కామెంట్స్..**

ఇటీవల హైదరాబాదులోని సైబరాబాద్ ఆర్మ్డ్ విభాగంలో పనిచేస్తున్న అనిల్ అనే కానిస్టేబుల్ సోషల్ మీడియా వేదికగా అసభ్యకర వ్యాఖ్యలు చేశారు. కవితను ఉద్దేశించి అత్యంత హేయమైన, మహిళల ఆత్మగౌరవాన్ని దిగజార్చేలా ఆయన కామెంట్లు పెట్టారు. ఈ వ్యవహారం రచ్చకెక్కడంతో... తీవ్ర ఒత్తిడికి ఎదుర్కొన్న ఆ కానిస్టేబుల్ తదనంతరం తన వ్యాఖ్యలను, సోషల్ మీడియా ఖాతాలను సైతం డిలీట్ చేశారు. దీనిపై మహిళా నేతలు డీజీపీకి, మహిళా కమిషన్ కు ఫిర్యాదు చేయడంతో ఉన్నతాధికారులు సదరు కానిస్టేబుల్ పై సస్పెండ్ వేటు వేస్తూ ఉత్తర్వులు జారీ చేశారు.

**కవిత ఘాటు స్పందన**

అయితే తాజాగా ఈ ఘటనపై స్పందించారు కవిత. కేవలం సస్పెన్షన్ చర్య పై తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు. రాష్ట్రాన్ని పాలించే కాంగ్రెస్ ప్రభుత్వం, పోలీస్ వ్యవస్థ దీనిపై చూపిస్తున్న ఉదాసీనతను కవిత తీవ్రంగా ఖండించారు. డిజిపి కి ఇద్దరు కోడళ్ళు ఉన్నారు. ఒకవేళ మీ కోడలిపై ఎవరైనా ఇంత ఘోరమైన, అసభ్యకరమైన వ్యాఖ్యలు చేస్తే కేవలం సస్పెండ్ చేసి ఊరుకుంటారా అని ప్రశ్నిస్తూ నేరుగా డీజీపీని టార్గెట్ చేశారు. ఒక మహిళకే రక్షణ లేకపోతే అలాంటి వ్యవస్థను నడిపే డిజిపి కి ఆ పదవిలో ఉండే అర్హత లేదని తేల్చి చెప్పారు. కాంగ్రెస్ ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే జాతీయ స్థాయిలోనే కాకుండా అంతర్జాతీయ వేదికలపై కూడా ఈ విషయాన్ని ఎండగడతానని కవిత స్పష్టం చేశారు. ఇప్పుడు తెలంగాణ రాజకీయాల్లో ఇది కుదిపేస్తోంది.

# కోమటిరెడ్డి యూ టర్న్!

**అదే పనిగా విమర్శలు..**

ఇటీవల వరకు సీఎం రేవంత్ రెడ్డి పై పరోక్ష వ్యాఖ్యలు చేశారు. ప్రత్యక్షంగా విమర్శించిన సందర్భాలు కూడా ఉన్నాయి. కానీ కొండా సురేఖ ఎపిసోడ్తో పూర్తిగా వెనక్కి తగ్గినట్టు కనిపిస్తున్నారు. అబ్బే నేను సీఎంను ఏమీ అనలేదని.. అదంతా తనంటే గిట్టని ఓ మీడియా చేసిందని చెప్పుకొస్తున్నారు. అసలు రేవంత్ రెడ్డితో తనకు ఇబ్బందులు లేవని వ్యాఖ్యానించారు. ఆయనను బలమైన నాయకుడిగా అభివర్ణించారు. ఆయన వల్లే తెలంగాణలో కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిందని స్పష్టం చేశారు. మరోసారి అధికారంలోకి వచ్చిన ఆశ్చర్య పోవాల్సిన పని లేదన్నారు. అక్కడితో ఆగకుండా మునుగోడు నియోజకవర్గానికి 2000 కోట్ల రూపాయల నిధులు కేటాయించిన విషయాన్ని ప్రస్తావించారు. కానీ ఇదే రాజగోపాల్ రెడ్డి రెండు నెలల కిందట మునుగోడు నియోజకవర్గం పాకిస్తాన్లో ఉందా? ఎందుకు నిధులు కేటాయించలేదని ప్రశ్నించారు. అయితే ఇప్పుడు కొండా సురేఖ ఎపిసోడ్తో రాజగోపాల్ రెడ్డి యూ టర్న్ తీసుకోవడం విశేషం.

**జూనియర్ అనే అభిప్రాయం..**

రేవంత్ రెడ్డి కాంగ్రెస్ పార్టీలో జూనియర్ అనేది కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి అభిప్రాయం. ఆయనకంటే తానే సీనియర్ అని ప్రూవ్ చేసుకునేందుకు.. బలమైన నాయకుడు అనిపించుకునేందుకు రాజగోపాల్ రెడ్డి చేయని ప్రయత్నం లేదు. కానీ రాజగోపాల్ రెడ్డి ఒక విషయం మరిచిపోతున్నారు. ఆయన కాంగ్రెస్ పార్టీ నుంచి బిజెపిలోకి వెళ్లారు. అక్కడి నుంచి మళ్లీ కాంగ్రెస్ లోకి వచ్చారు. రేవంత్ నేరుగా టిడిపి నుంచి కాంగ్రెస్ లోకి వచ్చి ఏకంగా ముఖ్యమంత్రి అయ్యారు. ఆయన సీఎం అయ్యారు కానీ తాను కోరుకున్న మంత్రిని కాలేకపోయాను అనే బాధ రాజగోపాల్ రెడ్డి లో ఉంది. తనలాంటి వారికి మంత్రి పదవి రాలేదు కానీ.. రేవంత్ కు ఏకంగా ముఖ్యమంత్రి పదవి రావడానికి ఎక్కువగా జీర్ణించుకోలేకపోయారు. కాంగ్రెస్ సంస్కృతి బట్టి రేవంత్ హై కమాండ్ చేతిలో కీలుబొమ్మ అని భావించారు. ఇప్పుడు రేవంత్ జూలు విధిల్చారు. హై కమాండ్ పూర్తిగా స్వేచ్ఛ ఇచ్చింది. దీంతో ఆయన మంత్రి కొండా సురేఖ పై వేటు వేశారు. చివరకు సీనియర్ నేతైన చిన్నారెడ్డి విషయంలో కూడా వెనక్కి తగ్గలేదు.

**పూర్తిగా వెనక్కి తగ్గిన వైనం..**

ఈ మొత్తం పరిణామాలతో కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి కూడా ఆందోళనకు గురయ్యారు. అందుకే ఆయన వెనక్కి తగినట్లు అర్థం అవుతోంది. తాజాగా ఆయన వ్యాఖ్యలు బట్టి ఇది స్పష్టమవుతోంది. త్వరలో జరగబోయే సీఎం రేవంత్ బహిరంగ సభకు తన నియోజకవర్గం నుంచి వేలాది మంది కార్యకర్తలతో తరలి వెళ్తానని రాజగోపాల్ రెడ్డి ప్రకటించడం గమనార్హం. నిన్న మొన్నటి వరకు రేవంత్ అంటే అంత ఎత్తుకు ఎగసిపడిన రాజగోపాల్ రెడ్డి ఇప్పుడు భయపడినట్టే కనిపిస్తున్నారు.

## విజయవాడ హ్యుందాయ్ కార్ల షోరూంలో భారీ అగ్నిప్రమాదం

విజయవాడ నగరంలోని ఆటోనగర్లో ఉన్న హ్యుందాయ్ కార్ల షోరూంలో భారీ అగ్నిప్రమాదం సంభవించింది. ఆదివారం నాడు షోరూంకు సెలవు కాగా, ఎవరూ లేకపోవడంతో పెను ప్రాణనష్టం తప్పింది. భవనం పైఅంతస్తు నుంచి పెద్ద ఎత్తున మంటలు, దట్టమైన పొగ వ్యాపించడంతో స్థానికంగా తీవ్ర కలకలం రేగింది.వివరాల్లోకి వెళితే, ఆటోనగర్లోని హ్యుందాయ్ షోరూం భవనం పైభాగం నుంచి ఒక్కసారిగా మంటలు చెలరేగాయి. క్షణాల్లోనే మంటలు భవనం పైఅంతస్తును పూర్తిగా చుట్టుముట్టాయి. దట్టమైన పొగ ఆ ప్రాంతమంతా కమ్ముకోవడంతో సమీప నివాసితులు, వాహనదారులు తీవ్ర భయాందోళనలకు గురయ్యారు. వెంటనే స్థానికులు అగ్నిమాపక శాఖకు, పోలీసులకు సమాచారం అందించారు.హుటాహుటిన ఘటనా స్థలానికి చేరుకున్న అగ్నిమాపక సిబ్బంది పలు ఫైర్ ఇంజన్ల సాయంతో మంటలను అదుపులోకి తెచ్చేందుకు శ్రమించారు. ఆదివారం సెలవు కావడంతో షోరూంలో సిబ్బంది గానీ, వినియోగదారులు గానీ ఎవరూ లేరు. ఇదే రోజు పనిదినం అయ్యుంటే ఊహించని స్థాయిలో ప్రాణనష్టం జరిగి ఉండేదని అధికారులు అభిప్రాయపడ్డారు.భవనం పైఅంతస్తులో సంభవించిన విద్యుత్ షార్ట్ సర్క్యూట్ కారణంగానే ఈ ప్రమాదం జరిగి ఉండవచ్చని అధికారులు ప్రాథమికంగా అంచనా వేస్తున్నారు. ప్రమాదం కారణంగా భారీగా ఆస్తి నష్టం జరిగినట్లు తెలుస్తోంది. మంటలు పూర్తిగా అదుపులోకి వచ్చిన తర్వాత నష్టంపై పూర్తిస్థాయిలో అంచనా వేయనున్నారు. ఈ ఘటనపై పోలీసులు కేసు నమోదు చేసుకుని, అగ్నిమాపక శాఖ అధికారులతో కలిసి ప్రమాదానికి గల కచ్చితమైన కారణాలపై దర్యాప్తు చేస్తున్నారు.

# అసెంబ్లీ వేదికగా పొలిటికల్ ఫైట్..

(మొదటి పేజీ తరువాయి)

హైదరాబాద్, సెప్టెంబర్: సభ్యులు ప్రస్తావించే అంశాలకు సంబంధించిన వివరాలు వెంటనే అందేలా వివిధ ప్రభుత్వ శాఖల ముఖ్య అధికారులను అసెంబ్లీ ప్రాంగణంలో అందుబాటులో ఉంచాలని నిర్ణయించారు. సమావేశాల నిర్వహణకు సంబంధించిన అంశాలపై శాసనసభ ప్రాంగణంలో ఉన్నతస్థాయి సమీక్ష జరిగింది. శాసమండలి చైర్మన్ గుత్తా సుఖేందర్రెడ్డి, శాసనసభ స్పీకర్ గడ్డం ప్రసాద్కుమార్ నేతృత్వంలో జరిగిన ఈ భేటీలో ప్రభుత్వ విభాగాలతో పాటు పోలీస్, ఇంటెలిజెన్స్ శాఖల ఉన్నతాధికారులు పాల్గొన్నారు. సభా కార్యక్రమాలకు ఎలాంటి అంతరాయం కలగకుండా అన్ని విభాగాలు సమన్వయంతో వ్యవహరించాల్సిన అవసరాన్ని ఈ సందర్భంగా చర్చించారు. శాసనసభా వ్యవహారాల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్బాబు మాట్లాడుతూ.. సమావేశాలు విజయవంతంగా కొనసాగేలా అన్ని శాఖల నుంచి అవసరమైన సహకారం అందిస్తామని తెలిపారు. సభ్యులు లేవనెత్తే ప్రశ్నలు, అంశాలకు సంబంధించి అధికారుల నుంచి అవసరమైన సమాచారం సకాలంలో అందేలా ఏర్పాట్లు చేస్తున్నట్లు వెల్లడించారు. సభా కార్యక్రమాల నిర్వహణలో శాఖల మధ్య సమన్వయం కీలకమని స్పష్టం చేశారు. మరోవైపు సమావేశాల నేపథ్యంలో అసెంబ్లీ పరిసరాల్లో భద్రతా ఏర్పాట్లను కూడా అధికారులు పరిశీలించారు. సభలు వాడీవేడిగా సాగే అవకాశం ఉన్నందున శాంతిభద్రతల విషయంలో అప్రమత్తంగా ఉండాలని గుత్తా సుఖేందర్రెడ్డి పోలీస్, ఇంటెలిజెన్స్ అధికారులకు సూచించారు. ట్రాఫిక్, శాంతిభద్రతల విభాగాలు పరస్పర సహకారంతో పని చేస్తూ ఎలాంటి అవాంఛనీయ పరిణామాలకు అవకాశం లేకుండా చర్యలు చేపట్టాలని ఆదేశించారు.ఇక వర్షాకాల సమావేశాల్లో ప్రభుత్వ తీర్మానాలతో పాటు ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలు, ప్రధాన ప్రతిపక్షం ప్రస్తావించే అంశాలు చర్చకు వచ్చే అవకాశం ఉంది. దీంతో సమావేశాలు రాజకీయంగా ప్రాధాన్యం సంతరించుకున్నాయి. అధికార, ప్రతిపక్ష సభ్యులు లేవనెత్తే అంశాలపై సభలో ఎలాంటి పరిణామాలు చోటుచేసుకుంటాయన్న దానిపై ఆసక్తి నెలకొంది. సభా వ్యవహారాలు సాఫీగా సాగేందుకు ప్రభుత్వం పరిపాలనా సమన్వయంతో పాటు భద్రతా ఏర్పాట్లను కూడా పటిష్ఠం చేసింది.

# గులాబీ గూటికి మహిపాల్ రెడ్డి!

(మొదటి పేజీ తరువాయి)

క్రైమ్ మిర్రర్, తెలంగాణ బ్యూరో: తెలంగాణ రాజకీయాల్లో అనూహ్య పరిణామాలు చోటు చేసుకుంటున్నాయి. గతంలో కాంగ్రెస్ పార్టీ తీర్థం పుచ్చుకొని.. అటు తరువాత వెనక్కి తగ్గిన పటాన్చెరు గులాబీ పార్టీ ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి యూటర్న్ తీసుకున్నారు. ఆయనను గులాబీ దళం మళ్లీ తమలో కలిపేసుకుంది. గతంలో ఫిరాయింపుల నిరోధక చట్టం కింద ఆయనపై స్పీకర్ వద్ద అనార్హత పిటిషన్లు దాఖలు అయ్యాయి. కానీ స్పీకర్ కాంగ్రెస్ లో చేరలేదని తేల్చేయడంతో సాంకేతికంగా బయటపడ్డారు.



**కాంగ్రెస్ నాయకత్వంతో విభేదించి..**

పటాన్చెరు ఎమ్మెల్యే తిరిగి గులాబీ పార్టీకి చేరిపోవడం వెనుక అంత ఆశ్చర్యపోనవసరం లేదు. పటాన్చెరు స్థానిక కాంగ్రెస్ నేతలతో ఆయనకు గిట్టడం లేదు. ఆయనకు నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ నేతల నుంచి అసమ్మతి ఎదురవుతోంది. అందుకే హస్తం పార్టీలో ఉండడం అంత శ్రేయస్కరం కాదని తిరిగి కెసిఆర్ చెంతకు చేరారు. వాస్తవానికి మున్సిపల్ ఎన్నికల్లో పటాన్చెరు నియోజకవర్గ పరిధిలోని ఐదు మున్సిపాలిటీల్లో గులాబీ పార్టీ అభ్యర్థులను గెలిపించేందుకు గట్టిగానే శ్రమించారు మహిపాల్ రెడ్డి. అయితే ఇప్పుడు నేరుగా గులాబీ పార్టీలోకి తిరిగి చేరడం పెద్దగా అంచనాలు లేవు. పెద్దగా ఆశ్చర్యం కూడా లేదు.

**మున్సిపల్ ఎన్నికల్లో బాధ్యత వహించి..**

మిగతా ఫిరాయింపు ఎమ్మెల్యేలు విషయంలో గులాబీ పార్టీ నాయకత్వం కాస్త ఆచితూచి వ్యవహరిస్తున్నప్పటికీ.. మున్సిపల్ ఎన్నికల్లో మహిపాల్ రెడ్డి చూపిన ఫలితాలు.. నియోజకవర్గం పై ఆయనకు ఉన్న పట్టును చూసి అధిష్ఠానం ఆయనకు తిరిగి స్వాగతించింది. ఇతర నేతలకు పక్కన పెట్టే ఆలోచనలో ఉన్నా.. మహిపాల్ రెడ్డి విషయంలో మాత్రం మినహాయింపు ఇచ్చింది. ఫామ్ హౌస్ లో కెసిఆర్ అధ్యక్షతన జరిగిన అత్యంత కీలకమైన భారత రాష్ట్ర సమితి ఎల్పీ సమావేశానికి కూడా ఆయనకు అధికారికంగా ఆహ్వానం అందింది. కీలక చర్చల్లో ఆయనను భాగస్వామ్యం కల్పించడం ద్వారా గులాబీ పార్టీ తిరిగి తనలో కలుపుకుంది. అయితే ఈ పరిణామం అధికార కాంగ్రెస్ పార్టీకి మింగుడు పడని అంశంగా మారింది. ఇతర నియోజకవర్గాల్లో కాంగ్రెస్ లోకి వెళ్లిన గులాబీ పార్టీ ఎమ్మెల్యేలలో కూడా తీవ్ర పునరాలోచనను రేకెత్తిస్తోంది. అధికారంలోకి వచ్చినా స్థానిక నాయకత్వంతో సమన్వయం లేకపోవడం, క్యాడర్ మద్దతు లభించకపోవడంతో ఊగిసలాట లో ఉన్న మిగతా ఎమ్మెల్యేలకు మహిపాల్ రెడ్డి ఎపిసోడ్ ఒక ఉదాహరణగా నిలిచే అవకాశం ఉంది. మొత్తానికైతే కాంగ్రెస్ గూటికి చేరినట్టే చేరి తిరిగి గులాబీ గాలానికి చిక్కారు గూడెం మహిపాల్ రెడ్డి.

## ధర్నాలు మాని అసెంబ్లీకి రండి..

పక్కదారి పడుతోందని మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు విమర్శించారు. రోడ్లపై అనవసర ధర్నాలు, మీడియా ముందు మాట్లాడటం మాని నేరుగా అసెంబ్లీ సమావేశాలకు వచ్చి ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తే తాము ప్రతీదానికీ సమాధానం చెబుతామని స్పష్టం చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం అత్యంత జవాబుదారీతనంతో పనిచేస్తోందని, ఎన్నికల్లో ఇచ్చిన హామీలను ఒక్కొక్కటిగా నిలబెట్టుకుంటోందని ఆయన స్పష్టం చేశారు. పదేళ్ల బీఆర్ఎస్ పాలనలో ఏ ఒక్కరికీ కొత్తగా రేషన్ కార్డులు ఇవ్వలేకపోయారని, కానీ తమ ప్రభుత్వం అధికారం చేపట్టిన వెంటనే పార్టీలతో సంబంధం లేకుండా అర్హులందరికీ రేషన్ కార్డులతో పాటు ఉచితంగా సన్నబియ్యం పంపిణీ చేస్తోందని గుర్తుచేశారు. ప్రభుత్వం ప్రవేశపెట్టిన మహిళల ఉచిత బస్సు ప్రయాణ సదుపాయాన్ని బీఆర్ఎస్, బీజేపీ నేతల కుటుంబ సభ్యులు కూడా వినియోగించుకోవడం లేదా? అని శ్రీధర్‌బాబు నిలదీశారు. బీఆర్ఎస్, బీజేపీలు కావాలనే కాంగ్రెస్‌పై విషం చిమ్ముతున్నాయని, ఈ దుష్ప్రచారాన్ని తెలంగాణ ప్రజలు తిప్పి కొడతారని పిలుపునిచ్చారు. బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ స్వయంగా అసెంబ్లీకి వచ్చి చర్చల్లో పాల్గొనాలని హితవు పలికారు. రేవంత్ ప్రభుత్వాన్ని విమర్శిస్తున్న కేటీఆర్, హరీశ్‌రావులు.. గతంలో వారి ప్రభుత్వ హయాంలో ఇవే హామీలపై కేసీఆర్‌ను ఎందుకు ప్రశ్నించలేకపోయారని మండిపడ్డారు. బీఆర్ఎస్ నేతలు ఇప్పటికైనా వైఖరి మార్చుకోకపోతే, భవిష్యత్తులోనూ వీధుల్లోనే మిగిలిపోవాల్సి వస్తుందని హెచ్చరించారు.

# బిజెపిలోకి నో ఛాన్స్!



బాబోయ్ అంటూ డోర్స్ క్లోజ్ చేసింది. ఇప్పుడు బిజెపి సైతం అలానే సంకేతాలు ఇచ్చింది. కచ్చితంగా ఇది ఆ దంపతులకు ఇబ్బందికర పరిస్థితి.

**ఆదిలోనే అవమానం**

ప్రస్తుతం కొండా దంపతులు పనిచేయలేని పార్టీ అంటూ ఉందంటే అది బిజెపి. అందుకే వారు బిజెపిలోకి వెళ్తారని ప్రచారం నడిచింది. కానీ అక్కడ కూడా తీవ్ర అవమానకర రీతిలో తలుపులు మూసేసినట్లు ప్రచారం నడుస్తోంది. బిజెపి సీనియర్ నేత మురళీధర్ రావు ఇతర పార్టీల చెత్తను నింపడానికి బీజేపీ ఏమీ డస్ట్ బిన్ కాదంటూ తీవ్ర వ్యాఖ్యలు చేశారు. తెలంగాణ రాజకీయాల్లో ఇవి తీవ్ర కలకలం రేపాయి. ఇంకా పార్టీలో చేరకముందే.. చేరికల వార్తలు వస్తున్న తరుణంలోనే ఒక సీనియర్ నేత స్థాయి వ్యక్తి నుంచి ఇంతటి ఘాటు వ్యాఖ్యలు రావడం కొండా దంపతుల ఆత్మగౌరవాన్ని తీవ్రంగా దెబ్బతీసేలా ఉన్నాయి.

**అంతర్గత విభేదాలు..**

కొండా దంపతుల వ్యవహారం ఇప్పుడు బీజేపీ నేతల మధ్య తీవ్ర విభేదాలకు కారణమవుతున్నట్లు ప్రచారం నడుస్తోంది. నిజామాబాద్ ఎంపీ ధర్మపురి అరవింద్ లాంటి కొందరు నేతలు ఉమ్మడి వరంగల్ జిల్లాలో పార్టీకి బలమైన సామాజిక వర్గ నేతలు అవసరం అని భావిస్తున్నారు. కొండా దంపతులను బిజెపిలోకి తేవాలని గట్టి ప్రయత్నాలు చేస్తున్నారు. అయితే పార్టీలో సుదీర్ఘ కాలముగా ఉన్న మురళీధర్ రావు తో పాటు మెజారిటీ స్థానిక నేతలు ఈ చేరికను తీవ్రంగా వ్యతిరేకిస్తున్నారు. కొండా దంపతుల వైఖరి, బిజెపి సిద్ధాంతాలకు, క్రమశిక్షణకు సరిపడవని.. వారిని పార్టీలోకి తీసుకుంటే ఏళ్ల తరబడి కష్టపడిన స్థానిక నాయకులు అన్యాయం జరుగుతుందని ఎక్కువగా భావిస్తున్నారు.

**పునరాలోచనలో..**

బిజెపి నుంచి ఈ స్థాయి అవమానాలు ప్రారంభం నుంచే ఎదురు కావడంతో కొండా దంపతులు పునరాలోచనలో పడినట్లు తెలుస్తోంది. ఇలా చెత్త ముద్ర వేయించుకుని అవమాన పరిస్థితుల్లో చేరడానికి ఏమాత్రం ఇష్టపడడం లేదని తెలుస్తోంది. ఒకవేళ ధర్మపురి అరవింద్ వర్గం ఒత్తిడి తెచ్చి అధిష్టానం ద్వారా వారికి సభ్యత్వం ఇప్పిస్తే.. మురళీధర్ రావు లాంటి సీనియర్ నేత వ్యాఖ్యలతో వారికి లభించే గౌరవం ఇట్టే అర్థం అయిపోతోంది. ఒక్కమాటలో చెప్పాలంటే కాంగ్రెస్ పార్టీలో స్వేచ్ఛగా పనిచేశారు ఆ దంపతులు. అనవసరంగా పరకాల నియోజకవర్గ కోసం తమ రాజకీయ భవిష్యత్తును పణంగా పెట్టారు. అందుకే ఏ పార్టీకి అక్కరకు రాకుండా పోయారు.

# గజ్వేల్ గళం అసెంబ్లీలో వినిపించాలి..

**కేసీఆర్‌కు రఘునందన్‌రావు పిలుపు**

**22ఏ జాబితాలో పేదల భూముల అంశంపై ప్రభుత్వాన్ని ప్రశ్నించిన బీజేపీ ఎంపీ**

**దాదాపు రూ.లక్ష కోట్ల విలువైన భూముల వ్యవహారంపై సీఎం వివరణ ఇవ్వాలని డిమాండ్**

**రాబోయే అసెంబ్లీ సమావేశాలకు కేసీఆర్ హాజరై గజ్వేల్ ప్రజల తరపున మాట్లాడాలని సూచన**



**సిద్దిపేట జిల్లా:** గజ్వేల్ ప్రజల భూ సమస్యపై మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ స్వయం గా శాసనసభలో స్పందిం చాలని మెదక్ ఎంపీ రఘునందన్‌రావు కోరా రు. నియోజకవర్గ ప్రజల సమస్యలను సభలో ప్రస్తావించడం ద్వారా వారికి మరింత భరోసా కల్పిం చవచ్చని సూచించారు. ఈ మేరకు ఆదివారం గజ్వేల్ పట్టణంలో పర్యటించిన ఆయన పలు కార్యక్రమాల్లో పాల్గొని అనంతరం మీడియాతో మాట్లాడారు. రాష్ట్రంలో పేదలు, దళితులు, గిరిజనులకు చెందిన భూములను 22ఏ పరిధిలోకి చేర్చడంపై రఘునం దన్‌రావు తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేశారు. దేశంలో గతంలో ఏ రాష్ట్ర ప్రభుత్వమూ పేదల భూములను ఈ విధంగా పరిమి తుల్లోకి తీసుకురా లేదని వ్యాఖ్యానిం చారు. ఇందిరా గాంధీ హయాంలోనూ ఇలాంటి పరిస్థితి లేదని ఆయన పేర్కొన్నారు. రాష్ట్రవ్యాప్తంగా సుమారు రూ.లక్ష కోట్ల విలువైన పేదల భూములకు సంబం ధించిన వ్యవహారం పెద్ద వివాదంగా మారిందని రఘునందన్‌రావు ఆరోపించారు. ఈ భూముల విషయంలో భారీ స్థాయిలో అక్రమాలకు అవకాశం కల్పించారని విమర్శించారు. భూముల వ్యవహారం లో ఆర్థిక ప్రయోజనాలు పొందుతున్న మంత్రులు ఎవరనే విషయాన్ని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి స్పష్టం చేయాలని డిమాండ్ చేశారు.

ఈ మొత్తం వ్యవహారంలో డబ్బులు ఎవరి వద్దకు వెళ్తున్నాయన్న దానిపై సీఎం సమాధానం చెప్పాలని ఆయన పట్టుబట్టారు. ప్రభుత్వం వెంటనే 22ఏ పరిధిలోకి తీసుకొచ్చిన పేదల భూములపై పునరాలోచన చేయాలని కోరారు. తరతరాలుగా కుటుంబాలకు చెందిన ఆస్తులపై ఆంక్షలు విధించడం వల్ల సామాన్యులు తీవ్రంగా ఇబ్బం దులు ఎదుర్కొంటున్నారని అన్నారు. ఈ నేపథ్యంలో కేసీఆర్ రాబోయే శాసనసభ సమావేశాలకు తప్పనిసరిగా హాజరు కావాలని రఘునందన్‌రావు సూచించారు. గజ్వేల్ నియోజక వర్గానికి ప్రాతినిధ్యం వహించిన మాజీ ముఖ్యమంత్రి సభకు వచ్చి అక్కడి ప్రజల భూ సమస్యలను స్వయంగా ప్రస్తావిస్తే నియోజకవర్గ ప్రజలకు గౌరవంగా ఉంటుందని పేర్కొన్నారు.

# పోలీసుల తీరుపై పువ్వాడ ఫైర్..

**"అధికారం మారితే లెక్క తేలుస్తాం"!**

**కాంగ్రెస్ నేతల ఒత్తిళ్లతో బీఆర్ఎస్ శ్రేణులపై కేసులు పెట్టొద్దని హితవు**

**చట్టానికి విరుద్ధంగా వ్యవహరించే అధికారుల వివరాలు తమ వద్ద ఉన్నాయని వెల్లడి**

**రాష్ట్రంలో మళ్లీ బీఆర్ఎస్ ప్రభుత్వం ఏర్పడుతుందని ధీమా**

హైదరాబాద్: పోలీసు వ్యవస్థ రాజకీయ ఒత్తిళ్లకు అతీతంగా పనిచేయాలని మాజీ మంత్రి, బీఆర్ఎస్ నేత పువ్వాడ అజయ్‌కుమార్ సూచించారు. అధికార పార్టీ నాయకుల ప్రాబల్యంతో ప్రతిపక్ష కార్యకర్తలను లక్ష్యంగా చేసుకుని కేసులు నమోదు చేస్తే భవిష్యత్తులో పరిణామాలు ఎదుర్కోవాల్సి వస్తుందని హెచ్చరించారు. చట్టపరమైన నిబంధనలను పక్కనపెట్టి వ్యవహరించే పోలీసు అధికారులపై తమ వద్ద సమాచారం ఉందని తెలిపారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా వైరా నియోజకవర్గంలోని జూలూరుపాడులో ఆదివారం నిర్వహించిన బీఆర్ఎస్ ముఖ్య కార్యకర్తల సమావేశంలో పువ్వాడ మాట్లాడారు. ప్రస్తుత ప్రభుత్వ హయాంలో పోలీసు శాఖను రాజకీయ ప్రయోజనాలకు ఉపయోగించుకుం టున్నారంటూ కాంగ్రెస్‌పై ఆయన విమర్శలు గుప్పించారు. గతంలో బీఆర్ఎస్ అధికారంలో ఉన్న సమయంలో పోలీసు శాఖ స్వతంత్రంగా, స్నేహపూర్వక వాతావరణంలో పనిచేసేలా చర్యలు తీసుకున్నామని పేర్కొన్నారు. ప్రస్తుతం కాంగ్రెస్ పాలనలో తమ పార్టీకి చెందిన నాయకులు, కార్యకర్తలపై వేధింపులు పెరిగాయని పువ్వాడ ఆరోపించారు.



అధికార పార్టీ నాయకుల సూచనల మేరకు తప్పుడు కేసులు నమోదు చేయడం, ఏకపక్షంగా వ్యవహరించడం మానుకోవాలని పోలీసులకు సూచించారు. ప్రతి అంశాన్ని చట్టబద్ధంగా పరిశీలించి నిష్పాక్షికంగా విధులు నిర్వర్తించాలని కోరారు. తెలంగాణలో రాజకీయ పరిస్థితులు మారతాయని, భవిష్యత్తులో బీఆర్ఎస్ తిరిగి అధికారంలోకి వస్తుందని పువ్వాడ విశ్వాసం వ్యక్తం చేశారు. ప్రస్తుతం అధికార బలాన్ని అడ్డుపెట్టుకుని ప్రతిపక్ష శ్రేణులను ఇబ్బందులకు గురిచేస్తున్న వారందరి వ్యవహారాలను తాము గమనిస్తున్నామని అన్నారు. పోలీసు అధికారులు ఇకనైనా రాజకీయ ప్రభావాలకు దూరంగా ఉండి రాజ్యాంగబద్ధ బాధ్యతలను నిర్వర్తించాలని పువ్వాడ అజయ్‌కుమార్ కోరారు. ప్రభుత్వ పెద్దల ఒత్తిళ్లకు తలొగ్గకుండా చట్ట పరిధిలో పనిచేస్తే ఎలాంటి సమస్య ఉండదని స్పష్టం చేశారు. లేనిపక్షంలో భవిష్యత్తులో ప్రతి చర్యకు సమాధానం చెప్పాల్సి ఉంటుందని హెచ్చరించారు.

# మియాపూర్‌లో కొత్త చరిత్ర..

**దక్షిణ భారతదేశంలో తొలి అహింసా స్తూపం ఆవిష్కరణ**

**అహింసా మార్గమే విశ్వశాంతికి బాట.. మియాపూర్‌లో ప్రత్యేక స్తూపం ఆవిష్కరణ**

**భగవాన్ మహావీరుడి శాంతి సందేశాలకు ప్రతీకగా అహింసా స్తూపం**

**దక్షిణ భారతదేశంలోనే తొలిసారిగా హైదరాబాద్‌లో ఏర్పాటు**

**అహింసా స్తూపాన్ని ఆవిష్కరించిన కిషన్‌రెడ్డి, హాజరైన కొండా విశ్వేశ్వర్‌రెడ్డి, అరెకపూడి గాంధీ**




**హైదరాబాద్:** భగవాన్ మహావీరుడు బోధించిన అహింస, సహజీవనం, శాంతి సిద్ధాంతాలను ప్రజలకు గుర్తుచేసే మరో ప్రత్యేక నిర్మాణం హైదరాబాద్‌లో కొలువుదీరింది. మియాపూర్ వైశాలి నగర్‌లో దక్షిణ భారతదేశంలోనే తొలిసారిగా ఏర్పాటు చేసిన 'అహింసా స్తూపం'ను కేంద్ర మంత్రి జి. కిషన్‌రెడ్డి ఆదివారం ఆవిష్కరించారు. మంజీర పైప్‌లైన్ రోడ్డులో జైన్ మహిళా పరిషద్ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా కిషన్‌రెడ్డి మాట్లాడుతూ.. సమాజంలో శాంతి, పరస్పర గౌరవం, సహజీవన భావనలను పెంపొందించేందుకు మహావీరుడి బోధనలు ఎంతో ప్రాధాన్యమున్నవని పేర్కొన్నారు. 'అహింసా పరమో ధర్మః', 'జీవించు--జీవించనివ్వు' అనే సందేశాలకు ఈ స్తూపం ప్రతీకగా నిలుస్తుందని అన్నారు. దక్షిణ భారతదేశంలో ఇలాంటి తొలి అహింసా స్తూపం భాగ్యనగరంలో ఏర్పాటు కావడం సంతోషకరమని కేంద్ర మంత్రి అభిప్రాయపడ్డారు. మహావీరుడి విశ్వశాంతి ఆలోచనలను ప్రజల్లోకి తీసుకెళ్లేలా ఈ నిర్మాణం నిలిచిపోతుందని పేర్కొన్నారు. ఈ ఆవిష్కరణ కార్యక్రమంలో చేవెళ్ల ఎంపీ కొండా విశ్వేశ్వర్‌రెడ్డి, శేరిలింగంపల్లి ఎమ్మెల్యే అరెకపూడి గాంధీ ప్రత్యేక అతిథులుగా పాల్గొన్నారు. జైన మత పెద్దలు, సమాజ ప్రతినిధులు, నిర్వాహకులు, ట్రస్టీలు, భక్తులు పెద్ద సంఖ్యలో హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.



# కాంట్రాక్టర్ల ధన బలమా? అధికారుల నిర్లక్ష్యమా?

## ప్రభుత్వ నిబంధనలు బేఖాతర్..

**అదనపు వసూళ్లకు తెరలేపుతున్నారా..?**

**ఇసుక రవాణాలో అక్రమాలకు అడ్డుకట్ట ఎక్కడ..?**

**పూసుకపల్లి -1 లో ఏం జరుగుతుంది?**



**క్రైమ్ మిర్రర్, భూపాలపల్లి ప్రతినిధి:** జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహాదేవపూర్ మండలంలోని గోదావరి పరివాహక ప్రాంతంలో కొనసాగుతున్న ఇసుక క్వారీల నిర్వహణపై పలు ఆరోపణలు వినిపిస్తున్నాయి. ప్రభుత్వ నిబంధనల ప్రకారం ఇసుక విక్రయాలు, లోడింగ్, రవాణా ప్రక్రియ కొనసాగాల్సి ఉండగా.. కొన్ని ప్రాంతాల్లో నిబంధనలకు విరుద్ధంగా అదనపు వసూళ్లు జరుగుతున్నాయన్న ఆరోపణలు చర్చనీయాంశంగా మారాయి.

**లోడింగ్ పేరుతో అదనపు వసూళ్లు?**

ఇసుక కోసం క్వారీల వద్దకు చేరుకునే వాహనదారుల నుంచి ప్రభుత్వ నిర్దేశిత ధరలకు అదనంగా లోడింగ్ చార్జీలు, ఇతర పేర్లతో డబ్బులు వసూలు చేస్తున్నారనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. డబ్బులు చెల్లిస్తేనే లోడింగ్ త్వరగా జరుగుతుందని, లేదంటే వాహనాలను గంటల తరబడి వేచి ఉండాల్సి వస్తోందని కొందరు వాహనదారులు వాపోతున్నట్లు సమాచారం. దీంతో అసలు ప్రభుత్వ ధర ఎంత? అదనంగా వసూలు చేస్తున్న మొత్తం ఎక్కడికి వెళ్తోంది? ఈ వసూళ్లకు అధికారిక అనుమతి ఉందా? అనే ప్రశ్నలు ఉత్పన్నమవుతున్నాయి.

**నిబంధనలు అమలవుతున్నాయా?**

ఇసుక తవ్వకం నుంచి విక్రయం, లోడింగ్, రవాణా వరకు ప్రతి దశలో ప్రభుత్వ నిబంధనలు అమలు కావాల్సి ఉంది. క్వారీల వద్ద ధరల వివరాలు, లోడింగ్‌కు సంబంధించిన నిబంధనలు, రసీదులు స్పష్టంగా అందుబాటులో ఉండాల్సిన అవసరం ఉంది. అయితే క్షేత్రస్థాయిలో పరిస్థితులు ఎలా ఉన్నాయి? నిబంధనలకు విరుద్ధంగా ఏమైనా జరుగుతోందా? అనే అంశంపై సంబంధిత అధికారులు సమగ్రంగా తనిఖీలు నిర్వహించాల్సిన అవసరం ఉందనే అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి.

### ధన బలమా..? నిర్లక్ష్యమా..?

ఇసుక వ్యాపారంలో భారీ మొత్తాల లావాదేవీలు జరుగుతుండటంతో కాంట్రాక్టర్ల ఆర్థిక ప్రభావంపై కూడా స్థానికంగా చర్చ జరుగుతోంది. అయితే ఆరోపణల్లో వాస్తవమెంత? కేవలం కాంట్రాక్టర్ల ధనబలంతోనే నిబంధనలకు విరుద్ధమైన వ్యవహారాలు జరుగుతున్నాయా? లేక సంబంధిత అధికారుల పర్యవేక్షణ లోపమే కారణమా? అనేది అధికారుల విచారణతోనే తేలాల్సి ఉంది.

**అధికారుల పర్యవేక్షణపై ప్రశ్నలు..**

ఇసుక క్వారీల నిర్వహణపై సంబంధిత శాఖల పర్యవేక్షణ ఉన్నప్పటికీ.. అదనపు వసూళ్ల ఆరోపణలు నిజమే అయితే అవి అధికారుల దృష్టికి రాకపోవడం ఎలా? అన్న ప్రశ్నలు తలెత్తుతున్నాయి. క్వారీల వద్ద రోజువారీగా జరుగుతున్న లోడింగ్, వాహనాల రాకపోకలు, వసూళ్లు, రసీదుల జారీ తదితర అంశాలపై అధికారులు ఆకస్మిక తనిఖీలు నిర్వహిస్తే వాస్తవ పరిస్థితులు వెలుగులోకి వచ్చే అవకాశం ఉంది.

**సమగ్ర విచారణకు డిమాండ్..**

మహాదేవపూర్ మండలంలోని గోదావరి పరివాహక ప్రాంత ఇసుక క్వారీల్లో అధికారిక ధరలు, లోడింగ్ చార్జీలు, వాహనాల నుంచి వసూలు చేస్తున్న మొత్తాలు, జారీ చేస్తున్న రసీదులు, సీసీ కెమెరాల పర్యవేక్షణ, క్వారీ నిర్వహణ నిబంధనలు తదితర అంశాలపై ఉన్నతాధికారులు సమగ్రంగా పరిశీలించాలని స్థానికులు కోరుతున్నారు. ప్రభుత్వ ఆదాయానికి గండిపడకుండా, వాహనదారులపై అదనపు భారం పడకుండా, ఇసుక రవాణా ప్రక్రియ పారదర్శకంగా జరిగేలా అధికారులు చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉంది. ఇసుక క్వారీల్లో నిజంగా ఏం జరుగుతోంది..?

**అదనపు వసూళ్ల వెనుక ఎవరి హస్తం ఉంది..?**

నిబంధనలు ఉల్లంఘిస్తే చర్యలు ఎప్పుడు..? ఈ ప్రశ్నలకు సంబంధిత అధికారులు సమాధానం చెప్పాల్సిన అవసరం ఉంది.

**పూసుకపల్లి -1 లో అక్రమాలపై తదుపరి కథనం..**

**నిఘా వ్యవస్థ నిద్రిస్తే క్రైమ్ మిర్రర్ కాపు కాస్తుంది..**



## మన్నెగూడ వద్ద కోడిపందాల స్థావరంపై దాడి..

**22 మంది అరెస్ట్, 35 లక్షల విలువైన ఆస్తులు జప్తు**



**గండిపేట్,(క్రైమ్ మిర్రర్):** అక్రమ జూదంపై విరుచుకుపడిన పోలీసులు, షాద్‌నగర్ శంషాబాద్ జోన్ కమిషనర్స్ టాస్క్ ఫోర్స్, ఆదిబట్ల పోలీసులు కలసి మన్నెగూడ ఆర్టీవో కార్యాలయం వెనుక నిర్వహిస్తున్న కోడిపందాలు, పేకాట స్థావరంపై దాడి చేశారు. విశ్వసనీయ సమాచారం మేరకు ఆదిబట్ల పోలీస్ స్టేషన్ పరిధిలోని ఒక పాత పౌల్ట్రీ ఫారమ్‌పై దాడి చేసిన ఉమ్మడి పోలీస్ బృందాలు, అక్కడికక్కడే 22 మందిని అదుపులోకి తీసుకున్నాయి. పాత ఫారమ్‌ను పందెం కోళ్ల పెంపక కేంద్రంగా మార్చి, పొరుగున ఉన్న ఆంధ్రప్రదేశ్ ప్రాంతాల నుంచి, స్థానిక ప్రాంతాల నుంచి జూదరులను ఆహ్వానించి భోజన వసతి కల్పిస్తూ పందాలు నిర్వహిస్తున్నట్లు పోలీసులు వెల్లడించారు. ఈ దాడిలో సుమారు 35,00,000 రూపాయల విలువైన ఆస్తులు, నగదును పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. ఇందులో 3,60,510 రూపాయల నగదు, 146 కోడి కత్తులు, 20 స్మార్ట్‌ఫోన్లు, 1 స్కోరు పుస్తకం, 9,30,000 రూపాయల విలువైన 31 పందెం కోళ్లు, ఆడి, ఎంజీ, ఎర్టిగా కార్లతో పాటు 3 ద్విచక్ర వాహనాలు ఉన్నాయి. సంఘటనా స్థలంలో 22 మందిని అరెస్టు చేయగా, ప్రధాన నిర్వాహకుడు, స్థల యజమాని పరారయ్యారు. అరెస్టు చేసిన వ్యక్తులను, స్వాధీనం చేసుకున్న వస్తువులను తదుపరి విచారణ నిమిత్తం ఆదిబట్ల పోలీస్ స్టేషన్‌కు అప్పగించారు. సమాజంలో శాంతి భద్రతలకు భంగం కలిగించే అక్రమ జూద కార్యకలాపాల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, ఇలాంటి అసాంఘిక కార్యకలాపాలు కనిపిస్తే వెంటనే స్థానిక పోలీసులకు సమాచారం అందించాలని అదనపు డిప్యూటీ కమిషనర్ ఆఫ్ పోలీస్ కే.ఎస్. రావు విజ్ఞప్తి చేశారు. ఈ ఆపరేషన్‌లో శంషాబాద్ జోన్ ఇన్‌స్పెక్టర్ డి. కృష్ణ మోహన్, ఎస్ఐలు కే. మన్సూర్ అలీ, ఎన్. నరసింగరావు, టాస్క్ ఫోర్స్ సిబ్బంది, స్థానిక పోలీస్ అధికారులు పాల్గొన్నారు.

## మణికొండ లో శ్రీ భగీరథ సగర కమ్యూనిటీ హాల్‌ను ప్రారంభించిన ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్





**గండిపేట్,(క్రైమ్ మిర్రర్):** మణికొండ లో నూతనంగా నిర్మించిన శ్రీ శ్రీ శ్రీ భగీరథ సగర (ఉప్పర) సంఘం కమ్యూనిటీ హాల్ ప్రారంభోత్సవ కార్యక్రమం అత్యంత ఉత్సాహంగా జరిగింది. ఈ కార్యక్రమానికి స్థానిక ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ ముఖ్య అతిథిగా హాజరై, నూతన భవనాన్ని లాంఛనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ.. భగీరథ సగర (ఉప్పర) సంఘం సభ్యులకు ప్రత్యేక శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కమ్యూనిటీ హాల్ సంఘం సభ్యుల సామాజిక, సాంస్కృతిక కార్యక్రమాలకు, సమావేశాలకు, ఇతర శుభకార్యాలకు ఎంతగానో ఉపయోగపడుతుందని ఆయన పేర్కొన్నారు. సంఘం అభివృద్ధికి తన వంతు సహకారం ఎల్లప్పుడూ ఉంటుందని హామీ ఇచ్చారు. ఈ ప్రారంభోత్సవ వేడుకలో భగీరథ సగర (ఉప్పర) సంఘం నాయకులు, సభ్యులు, స్థానిక ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు విశేష సంఖ్యలో పాల్గొన్నారు.

## ఉపాధ్యాయులు డా. సర్వేపల్లి రాధాకృష్ణ స్ఫూర్తిని కలిగి ఉండాలి




**ఖమ్మం క్రైమ్ మిర్రర్ బ్యూరో:** ప్రైవేట్ ఉపాధ్యాయుల సన్మాన సభ టిపిటిఎల్ఎఫ్ జిల్లా కన్వీనర్ గుమ్మ ముత్తారావు అధ్యక్షతన ఖమ్మం నగరంలోని నాగార్జున ఫంక్షన్ హాల్ లో శనివారం సాయంత్రం తెలంగాణ ప్రైవేట్ టీచర్స్ మరియు లెక్చరర్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో జాతీయ ఉపాధ్యాయుల దినోత్సవం సందర్భంగా ప్రైవేట్ ఉపాధ్యాయులకు అధ్యాపకులకు ఘనంగా సన్మానం చేశారు. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా ఖమ్మం జిల్లా ఇంటర్మీడియట్ విద్యాధికారి రవిబాబు పాల్గొని ప్రసంగించారు. ముందుగా డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణ మరియు సావిత్రిబాయి పూలే చిత్రపటాలకు పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా రవిబాబు మాట్లాడుతూ సమాజంలో గౌరవప్రదమైన వృత్తిలో మొదటి స్థానంలో ఉపాధ్యాయులు ఉంటారని వారు మాత్రమే భావి భారత పౌరులను తీర్చిదిద్దడంలో ప్రధాన పాత్ర పోషిస్తారని అటువంటి వృత్తిని చేపట్టిన ఉపాధ్యాయులకు సన్మాన కార్యక్రమాన్ని నిర్వహిస్తున్న టి పి టి ఎల్ ఎఫ్ జిల్లా బాధ్యులను అభినందించారు. ప్రస్తుతం ఉన్న పరిస్థితులలో ప్రైవేటు ఉపాధ్యాయుల సమస్యలపై ఏ విధమైన సహాయ సహకారాలు కావాలన్నా ఒక విద్యాధికారిగా మీకు సహకరిస్తానని హామీ ఇచ్చారు. జిల్లా ఇంటర్మీడియట్ నందు వస్తున్న అద్భుతమైన ఫలితాలలో ప్రైవేట్ అధ్యాపకుల పాత్ర కూడా గొప్పదని గుర్తు చేశారు. డా.సర్వేపల్లి రాధాకృష్ణ స్ఫూర్తిని ప్రతి ఒక్క ఉపాధ్యాయుడు కలిగి ఉండాలని తెలియచేశారు. అనంతరం ఉపాధ్యాయులను శాలువా మరియు ప్రశంసా పత్రంతో సన్మానించారు. టి పి టి ఎల్ ఎఫ్ రాష్ట్ర కార్యదర్శి విజయ్ కుమార్ మాట్లాడుతూ తెలంగాణ వ్యాప్తంగా ఉన్న ప్రైవేటు ఉపాధ్యాయుల సంక్షేమం కోసం ప్రభుత్వం ఒక ప్రత్యేకమైన బోర్డును ఏర్పాటు చేసి ప్రైవేటు ఉపాధ్యాయులను ఆదుకోవాలని కోరారు. ఉపాధ్యాయుల సంక్షేమమే టిపిటిఎల్ఎఫ్ అంతిమ లక్ష్యం అని తెలియచేశారు. ఖమ్మం జిల్లాలో ప్రైవేట్ ఉపాధ్యాయులను గౌరవించుకునే విధంగా సన్మాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేసిన జిల్లా బాధ్యులను ఈ సందర్భంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి విజయకుమార్, విజ్ఞాన దర్శిని ఫౌండర్ రమేష్ , యుటిఎఫ్ నాయకులు రంజాన్ ఎస్ఎఫ్ఐ రాష్ట్ర కార్యదర్శి నాగరాజు, ఎస్ఎఫ్ఐ జిల్లా నాయకులు ప్రవీణ్, టిఎల్ఎఫ్ రాష్ట్ర కార్యదర్శి కోడిరెక్క ఉమా శంకర్ టిపిటిఎల్ఎఫ్ జిల్లా కమిటీ సభ్యులు అనుమోలు రామారావు, జోనబోయిన అంజయ్య, పొదిల చిరంజీవి, విజయ్, ఫారూఖ్ ఉపేందర్, హుస్సేన్, నవీన్, కమలాకర్ రెడ్డి, వెంకట్ రెడ్డి, శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు




## ఆలయ ఫౌండేషన్ ఆధ్వర్యంలో వీల్‌చైర్ అందజేత



**మందమర్రి టౌన్ సెప్టెంబర్ 06 క్రైమ్ మిర్రర్:** మంచిర్యాల జిల్లా బి జోన్ ఏరియా అశోక్‌నగర్‌కు చెందిన జైరాం అనే వృద్ధునికి పి.నరహరి ఐఏఎస్ మార్గదర్శకత్వంతో ఆలయ ఫౌండేషన్ ఆధ్వర్యంలో వీల్‌చైర్‌ను అందజేశామని తెలిపారు. అనంతరం వారు మాట్లాడుతూ అవసరంలో ఉన్న వారికి అండగా నిలిచి వారి జీవితాల్లో కొంతైనా సౌలభ్యం కల్పించాలనే లక్ష్యంతో ఆలయ ఫౌండేషన్ సేవా కార్యక్రమాలను నిరంతరం కొనసాగుతుందని తెలిపారు. సేవే పరమ ధర్మం అనే స్ఫూర్తితో మరిన్ని సేవా కార్యక్రమాలు చేపడతామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ ఫౌండేషన్ సీఈఓ తీట్ల రమేష్, డిప్యూటీ సీఈఓ కీర్తి నాగార్జున, కన్నం తిరుపతి, జీవన్, మహేష్, కార్తిక్ పాల్గొన్నారు.

## ఇస్నాపూర్‌లో యువతి మిస్సింగ్.. ఆచూకీ కోసం పోలీసుల దర్యాప్తు



పటాన్‌చెరు, క్రైమ్ మిర్రర్ ప్రతినిధి సెప్టెంబర్ 06: పటాన్‌చెరు పోలీస్ స్టేషన్ పరిధిలోని ఇస్నాపూర్ పద్మారావునగర్ కాలనీలో యువతి అదృశ్యమైన ఘటన చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. ధనుంజయ్ తన చెల్లెలు మీనా (19)తో కలిసి గత కొంతకాలంగా ఇస్నాపూర్‌లో నివాసం ఉంటూ ప్రైవేట్ ఉద్యోగం చేస్తున్నాడు. ఈ నెల 5వ తేదీన అనారోగ్య కారణంగా మీనా డ్యూటీకి వెళ్లకుండా గదిలోనే ఉంది. మధ్యాహ్నం సుమారు 2.30 గంటల సమయంలో తన దుస్తులు సర్దుకుని ఇంటి నుంచి బయటకు వెళ్లింది. సాయంత్రం సుమారు 7.30 గంటలకు ధనుంజయ్ ఇంటికి తిరిగి వచ్చి చూడగా మీనా కనిపించలేదు. చుట్టుపక్కల ప్రాంతాల్లో గాలించినప్పటికీ ఆమె ఆచూకీ లభించలేదు. దీంతో తన చెల్లెలు ఆచూకీ కనుగొనాలని కోరుతూ ధనుంజయ్ పటాన్‌చెరు పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. అదృశ్యమైన మీనా ఎత్తు సుమారు 4.9 అడుగులు, చామన ఛాయ కలిగి ఉండి, గ్రీన్ కలర్ చుడిదార్ ధరించి ఇంటి నుంచి వెళ్లినట్లు ఫిర్యాదులో పేర్కొన్నారు. ఘటనపై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.


# హామీలు ఎక్కడ? ప్రజలకు సమాధానం చెప్పాలి

### కాంగ్రెస్ వైఫల్యంపై బీఆర్ఎస్ పోరుబాట..

### బీహెచ్ఈఎల్ నుంచి ఇస్నాపూర్ వరకు భారీ ఆటో ర్యాలీ

### ఇస్నాపూర్ నిరసన సభలో ముఖ్య అతిథిగా వెన్నవరం ఆదర్శ్ రెడ్డి



**పటాన్‌చెరు, క్రైమ్ మిర్రర్ ప్రతినిధి, సెప్టెంబర్ 06:** కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను అమలు చేయడంలో విఫలమైందని ఆరోపిస్తూ బీఆర్ఎస్ ఆధ్వర్యంలో పటాన్‌చెరు నియోజకవర్గంలో పోరుబాట నిర్వహించారు. ఇందులో భాగంగా ఆదివారం బీహెచ్ఈఎల్ చౌరస్తా నుంచి ఇస్నాపూర్ వరకు భారీ ఆటో ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీలో పటాన్‌చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి పాల్గొని పార్టీ శ్రేణులు, ఆటో కార్మికులతో కలిసి నిరసన తెలిపారు. తాగునీరు, వీధి దీపాలు, శాంతిభద్రతలు, బస్తీ దవాఖానాల ఏర్పాటు వంటి ప్రజల మౌలిక అవసరాలను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ ర్యాలీ కొనసాగింది. ప్రజలకు అవసరమైన కనీస సౌకర్యాల కల్పనలో కాంగ్రెస్ ప్రభుత్వం నిర్లక్ష్యం చేస్తోందని బీఆర్ఎస్ నాయకులు విమర్శించారు.

ఇస్నాపూర్‌లో బిఆర్ఎస్ ఆధ్వర్యంలో నిరసన సభ


అనంతరం ఇస్నాపూర్ మున్సిపల్ కేంద్రంలో నిర్వహించిన నిరసన సభకు బీఆర్ఎస్ పటాన్‌చెరు నియోజకవర్గ కోఆర్డినేటర్ ఆదర్శ్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు. మహిళలకు రూ.2,500 ఆర్థిక సాయం, కేసీఆర్ కిట్, కల్యాణలక్ష్మి, విద్యార్థులకు స్కూటీలు, దివ్యాంగులకు పెన్షన్లు వంటి హామీలను అమలు చేయకుండా కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలను మోసం చేస్తోందని ఆదర్శ్ రెడ్డి విమర్శించారు. రైతులు, మహిళలు, యువత, విద్యార్థులు, కార్మికులు, పేదలు, దివ్యాంగులు సహా అన్ని వర్గాల సమస్యలను ప్రభుత్వం పట్టించుకోవడం లేదని ఆరోపించారు. ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను అమలు చేయాలని డిమాండ్ చేస్తూ బీఆర్ఎస్ ప్రజల పక్షాన నిరంతరం పోరాటం చేస్తుందని ఆదర్శ్ రెడ్డి తెలిపారు. ప్రజా సమస్యల పరిష్కారం కోసం రాజీలేని పోరాటం కొనసాగిస్తామని స్పష్టం చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యాలను ప్రజల్లోకి తీసుకెళ్లి, హామీల అమలుకు ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకొస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో గూడెం మధుసూదన్ రెడ్డి, మున్సిపల్ చైర్మన్ సుమలత శ్రీకాంత్, మాజీ కార్పొరేటర్లు సపానా దేవ్, మెట్టు కుమార్ యాదవ్, అంజయ్య, మాజీ ఎంపీపీలు యాదగిరి యాదవ్, శ్రీశైలం యాదవ్, మాజీ జెడ్పీటీసీలు శ్రీకాంత్ గౌడ్, బాల్‌రెడ్డి, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ విజయ్, మాజీ ఎంపీపీ గాయత్రి పాండు, ఉపేందర్, మేరాజ్ ఖాన్, పృథ్వీరాజ్, కౌన్సిలర్లు, కోఆప్షన్ సభ్యులు, సీనియర్ నాయకులు, ఆటో కార్మికులు, మహిళలు, కార్యకర్తలు, పార్టీ శ్రేణులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## నీటి సమస్య పరిష్కారానికి కృషి.: సర్పంచ్ నరేందర్ రెడ్డి.



కేశంపేట,(క్రైమ్ మిర్రర్):ఎలినోవా, వర్ష బావ పరిస్థితుల్లో నేపథ్యంలో భవిష్యత్‌లో నీటి సమస్యలు తలెత్తకుండా సమస్య పరిష్కారానికి కృషి చేస్తున్నట్లు సర్పంచ్ నరేందర్ రెడ్డి పేర్కొన్నారు. మండల పరిధిలోని మంగలి గూడా గ్రామంలో వాడకంలో లేని బోరుబావులను తిరిగి వినియోగంలోకి తీసుకురావాలనే ఉద్దేశంతో గ్రామపంచాయతీ నిధులతో బోర్లకు ఫ్రెషింగ్ పనులను చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ,గ్రామ ప్రజలకు నీటి ఇబ్బందులు తలెత్తకుండా ముందుగానే అందుబాటులో ఉన్న నీటి వనరులను సద్వినియోగం చేసుకోవాలనే లక్ష్యంతో ఈ కార్యక్రమాన్ని చేపట్టినట్లు తెలిపారు. గ్రామంలో నీటి సమస్యను ముందుగానే గుర్తించి అవసరమైన చర్యలు తీసుకోవడం ద్వారా ప్రజలకు ఇబ్బందులు లేకుండా చూడటమే తమ ప్రధాన లక్ష్యం అన్నారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు బట్టు సుధాకర్, బర్కం సుధాకర్, బట్టు గిరి, గ్రామ నాయకులు కురవపల్లి శ్రీను, సిద్దేశి కృష్ణ, నిర్దవెల్లి ప్రకాష్ చారి, యువజన నాయకులు, గ్రామస్తులు పాల్గొన్నారు.


క్రైమ్ మిర్రర్ తెలుగు వెబ్‌సైట్‌కు
కంటెంట్ రైటర్లు కావలెను
సీనియర్లకు మాత్రమే ప్రాధాన్యం



తెలుగులో న్యూస్, ఇన్వెస్టిగేటివ్ రిపోర్టింగ్, సోషల్ అప్‌డేట్స్ మరియు ఫీచర్ రైటింగ్‌లో ఆసక్తి ఉన్న వారికి మంచి అవకాశం.
క్రైమ్ మిర్రర్ తెలుగు డిజిటల్ మీడియా టీమ్ విస్తరణలో భాగంగా అనుభవజ్ఞులైన కంటెంట్ రైటర్లు (సీనియర్ జర్నలిస్టులు, సబ్ ఎడిటర్లు) అవసరం.
తెలుగు భాషపై పట్టు, వార్తా రచనా నైపుణ్యం ఉండాలి. రాజకీయ, క్రైమ్, సోషల్ ఇష్యూస్, ఫీల్డ్ రిపోర్టింగ్‌పై అనుభవం ఉంటే ప్రాధాన్యం.
న్యూస్ వెబ్‌సైట్, ప్రింట్, డిజిటల్ జర్నలిజంలో కనీసం 1 సంవత్సరాల అనుభవం తప్పనిసరి.
స్వతంత్రంగా వార్తలు సిద్ధం చేయగలగాలి, ఫ్యాక్ట్ చెక్ అవగాహన ఉండాలి.
సీనియర్ కంటెంట్ రైటర్స్, సబ్ ఎడిటర్ (డెస్క్ న్యూస్ ఎడిటింగ్), ఫీల్డ్ రిపోర్టర్, ప్రాంతీయ కవరేజ్ కోసం.
సీనియర్ జర్నలిస్టులు, డెస్క్ అనుభవం ఉన్నవారికి మాత్రమే ప్రాధాన్యం ఇవ్వబడుతుంది.
ఫ్రీలాన్స్ లేదా పార్ట్‌టైమ్ ఆధారంగా కూడా అవకాశాలు అందుబాటులో ఉన్నాయి.
9393929595


### కాంగ్రెస్ పార్టీ మోస పూరిత హామీలపై

# నిరసన కార్యక్రమం.....



**క్రైమ్ మిర్రర్ శేరిలింగంపల్లి ప్రతినిధి.:** హఫీజ్ పేట్ డివిజన్ పరిధిలోని ఆల్విన్ కాలనీలో ఆదివారం రోజు న కాంగ్రెస్ వి ఆరు గ్యారంటీలు కాదు.. కాంగ్రెస్ వి ఆరు మోసపూరిత హామీలు అనే నిరసన కార్యక్రమంలో పాల్గొన్న మేడ్చల్ జిల్లా బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు, ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు అన్నారు. ఈ సందర్భంగా బాకీ కార్డులు, ప్లే కార్డులు ప్రదర్శిస్తూ కాంగ్రెస్ ప్రభుత్వానికి వ్యతిరేకంగా నిరసన తెలిపారు. ఎన్నికల ముందు ప్రజలకు ఇచ్చిన హామీలను గుర్తు చేస్తూ, వాటిని ఎప్పటిలోగా అమలు చేస్తారో ప్రభుత్వం సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. మహిళలకు నెలకు రూ.2,500 ఆర్థిక భృతి, కేసీఆర్ కిట్, కళ్యాణ లక్ష్మి/షాదీ ముబారక్ పథకాలలో తులం బంగారం, విద్యార్థినులకు స్కూటర్లు, గృహజ్యోతి పథకం, అర్హులైన పేదలకు సొంత ఇళ్లు వంటి హామీలను కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిందని ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు పేర్కొన్నారు. అధికారంలోకి వచ్చిన తర్వాత హామీలను అమలు చేయకుండా ప్రజలను మోసం చేస్తున్నారని ఆయన విమర్శించారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలు నెరవేరకపోవడంతో మహిళలు, విద్యార్థులు, పేద కుటుంబాలు తీవ్ర నిరాశకు గురవుతున్నారని అన్నారు. ప్రజలకు ఇచ్చిన హామీలు అమలు చేసే వరకు కాంగ్రెస్ ప్రభుత్వాన్ని బీఆర్ఎస్ పార్టీ ప్రశ్నిస్తూనే ఉంటుంది. ప్రజల తరఫున మా పోరాటం నిరంతరం కొనసాగుతుంది అని ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో తాజా మాజీ కార్పొరేటర్లు హఫీజ్పేట్ డివిజన్ బి ఆర్ ఎస్ నాయకులు నిమ్మల రామకృష్ణ గౌడ్ వాలా హరీష్ రావు, మల్లారెడ్డి, సంగారెడ్డి, శేఖర్ గౌడ్, ఎండి జమీర్ జనార్దన్ గౌడ్ , బాబు మోహన్ మల్లేష్, సాబీర్ మేహారాజ్, రాజ్, రమేష్ నాయకులు,ఉద్యమకారులు,మహిళలు, యువకులు ముఖ్యంగా ఆల్విన్ కాలనీ బి ఆర్ ఎస్ నాయకులు వెంకట్ యాదవ్,కిషన్ రావ్, రవీందర్ రెడ్డి,నాగభూషణం సుదర్శన్, రాజు,నర్సింలు తదితరులు పాల్గొన్నారు.

## ఆర్ఎంపీ, పీఎంపీలపై దాడులు ఆపాలి...





క్రైమ్ మిర్రర్ శేరిలింగంపల్లి: తెలంగాణలో ఆర్ఎంపీ, పీఎంపీ వైద్యులపై వారం రోజులుగా కొనసాగుతున్న తనిఖీలు, పోలీసు కేసులపై వారి సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లారు. టీఆర్పీఎస్ వైద్య సంఘాల తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు డా. వెంకట్‌రెడ్డి ఆదివారం తార్నాకలో ప్రొఫెసర్ కోదండరాంను కలిసి గ్రామీణ వైద్యులు ఎదుర్కొంటున్న సమస్యలను వివరించారు. క్షేత్రస్థాయిలో సేకరించిన సమాచారంతో పాటు పత్రికా కథనాల కటింగ్‌లను ఆయనకు అందించారు. అనంతరం వైద్య ఆరోగ్యశాఖ మంత్రి సి.ఆర్. దామోదర రాజనర్సింహను మినిస్టర్ క్వార్టర్స్‌లోని ఆయన నివాసంలో కలిసి సమస్యలను వివరించారు. ఎస్ఓటీ పోలీసులు, వైద్య ఆరోగ్యశాఖ ప్రత్యేక కమిటీల తనిఖీల పేరుతో పట్టణ, గ్రామీణ ప్రాంతాల్లో ప్రథమ చికిత్స సేవలు అందిస్తున్న ఆర్ఎంపీ, పీఎంపీలపై చర్యలు తీసుకుంటున్నారని వారు మంత్రి దృష్టికి తీసుకెళ్లారు. తనిఖీలు, పోలీసు కేసుల కారణంగా గ్రామీణ వైద్యులు ఎదుర్కొంటున్న ఇబ్బందులను పరిష్కరించాలని కోరారు. ఈ సందర్భంగా గ్రామీణ ప్రాంతాల్లో ప్రథమ చికిత్స సేవలు అందిస్తున్న వైద్యుల పరిస్థితిపై ప్రభుత్వం దృష్టి సారించాలని విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో గ్రేటర్ హైదరాబాద్ ఉపాధ్యక్షుడు డా. మౌలాలి, ట్రెజరర్ డా. సురేష్, ఆర్గనైజింగ్ సెక్రటరీ డా. అజార్, సీనియర్ వైద్యుడు డా. ఖాన్, డా. అనిల్, డా. గణేష్, డా. నాగరాజ్, డా. పవన్ తదితరులు పాల్గొన్నారు.



## ప్రజల దాహార్తిని తీర్చిన మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి

చందూరు, క్రైమ్ మిర్రర్: చందూరు మండలం చామలపల్లి గ్రామంలో పూర్తి స్థాయి నీటి ఎద్దటి తో గ్రామప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని స్థానిక కాంగ్రెస్ పార్టీ నాయకులు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లగా వెంటనే ఎమ్మెల్యే తన సొంత నిధులతో బోరు వేయించడం జరిగింది.. అదేవిదంగా అట్టి బోరులో నీరు అధికంగా రావడంతో అట్టి విషయాన్నీ చండూర్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మేకల సాగర్ రెడ్డి గారి ద్వారా ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లడం జరిగింది.. దానితో ఎమ్మెల్యే ఈరోజు మోటార్ ఫిట్ చేయించడం జరిగింది..నీరు అధికంగా రావడంతో గ్రామ ప్రజలు సంతోషాన్ని వ్యక్తం చేస్తూ ఎమ్మెల్యే గారికి గ్రామ ప్రజలు ధన్యవాదములు తెలియజేశారు

## వలిగొండలో ఘనంగా జిట్టా బాలకృష్ణారెడ్డి2 వ వర్ధంతి



**క్రైమ్ మిర్రర్,వలిగొండ:** తెలంగాణ మలిదశ ఉద్యమకారుడు స్వర్గీయ జిట్టా బాలకృష్ణారెడ్డి 2 వర్ధంతి కార్యక్రమాన్ని ఆదివారం వలిగొండ మండల కేంద్రంలోని రాజీవ్ చౌరస్తా వద్ద జిట్టా అభిమానుల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు ఈ కార్యక్రమంలో పాల్గొన్న పలు పార్టీల నాయకులు మాట్లాడుతూ జిట్ట బాలకృష్ణారెడ్డి తెలంగాణ కోసం తన జీవితాన్ని త్యాగం చేశాడని ఆయన ఎంతోమంది కి ఆదర్శ ప్రాయుడని వారన్నారు అంతేగాక తెలంగాణ రాష్ట్రం ఏర్పడడం కోసం తనదైన శైలిలో భువనగిరి గడ్డ నుండి ఉద్యమాన్ని మొదలుపెట్టి పల్లె పల్లెలు నుండి ఢిల్లీ వరకు తీసుకెళ్లిన గొప్ప నాయకుడు బాలకృష్ణారెడ్డి అని వారు గుర్తు చేశారు ఆయన తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు సాధనలో ప్రధాన భూమిక పోషించిసర్వస్వం కోల్పోయి చివరకు ఆస్తులను కూడాపోగొట్టుకుని ఎన్నో ఒడుదుడుకులను ఎదుర్కొన్న గొప్ప నాయకుడు బాలకృష్ణారెడ్డి అని వారన్నారు ఇంకా బాలకృష్ణారెడ్డి అడుగుజాడల్లో నడవాల్సిన అవసరం ఎంతైనా ఉందని పలువురు అభిప్రాయపడ్డారు ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు బత్తిని సహదేవ్ గౌడ్ జిట్టా అభిమానులు చిలుకూరు సత్తిరెడ్డి బొల్లు శ్రీనివాస్ నానచర్ల రమేష్ మస్కు నరసింహ ఎండి సమ్మద్ కంకల శ్రీను మోహన్ లగోని వెంకటేశం కూర వెంకన్న కొండూరు సత్య సురేష్ మాజీ ఎంపీపీ సత్యనారాయణ శీలం స్వామి బత్తిని రవీందర్ కాసుల వెంకన్న గౌడ్ కొండూరు సాయి మారగొని శ్రీనివాస్ గౌడ్ బీసీ సంఘం మండలాధ్యక్షుడు సాయిని యాదగిరి కంకల కిష్టయ్య సీనియర్ పాత్రికేయులు పడమటి దామోదర్ రెడ్డి రాపోలు సుదర్శన్ తదితరులు పాల్గొన్నారు.

## డి ఎస్ ఆర్ కె ప్రసాద్ ను కలసిన ప్రారంభం కానున్న సుప్రజా హాస్పిటల్స్ మేనేజ్మెంట్..



**క్రైమ్ మిర్రర్ మియాపూర్ ప్రతినిధి:** మియాపూర్ లో త్వరలో ప్రారంభం కానున్న సుప్రజ హాస్పిటల్స్ మేనేజ్మెంట్ వారు మియాపూర్ డివిజన్ సీనియర్ నాయకులు , ప్రసాద్స్ ఫౌండేషన్ చైర్మన్ డి ఎస్ ఆర్ కె ప్రసాద్ ని వారి కార్యాలయం లో మర్యాద పూర్వకం గా కలవడం జరిగింది. ఈ సందర్భంగా సుప్రజ హాస్పిటల్స్ వారు డి ఎస్ ఆర్ కె ప్రసాద్ కి నూతనం గా ఏర్పాటు చేస్తున్నటువంటి హాస్పిటల్ కి సంబంధించిన వివరాలను తెలియజేశారు. ఈ సందర్భంగా డి ఎస్ ఆర్ కె ప్రసాద్ మియాపూర్ రానున్న రోజుల్లో హెల్త్ హబ్ గా తయారు అవుతుంది అని తెలిపారు. అలాగే హాస్పిటల్ యాజమాన్యానికి వారికి శుభాకాంక్షలు తెలిపారు. రానున్న రోజుల్లో ఈ ఆసుపత్రి ప్రారంభించి ప్రజలకు మెరుగైన వైద్యం అందించాలని కోరారు. మంచి పేరు ప్రఖ్యాతులు సాధించాలని ఆకాంక్షించారు. మా ప్రసాద్స్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో అనేక ఉచిత వైద్య శిబిరాలను నిర్వహిస్తున్నామని, రానున్న రోజుల్లో సుప్రజ హాస్పిటల్స్ వారి తో కలసి వైద్య సేవలను ప్రజలకు మరింత అందుబాటులోకి తీసుకొస్తామని ఆయన తెలిపారు.

# క్రైమ్ మిర్రర్

Voice of Anti Corruption

## తెలంగాణ జిల్లాలు

6 సోమవారం 7-9-2026


# ఇందిరాపార్క్ మహా ధర్నాలో శంకర్ పల్లి కాంగ్రెస్ పార్టీ నాయకులు

## కేసీఆర్ ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేయాలని కాంగ్రెస్ డిమాండ్





**క్రైమ్ మిర్రర్ శంకర్‌పల్లి:** మాజీ ముఖ్యమంత్రి, బీఆర్ఎస్ అధినేత కె. చంద్రశేఖర్ రావు ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేయాలని డిమాండ్ చేస్తూ తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో సెప్టెంబర్ 6న హైదరాబాద్‌లోని ఇందిరాపార్క్ ధర్నా చౌక్ వద్ద నిర్వహించిన భారీ మహా ధర్నాలో శంకర్‌పల్లి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బొల్లారం వెంకటరెడ్డి మున్సిపల్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మడపకు చంద్రమౌళి పాల్గొన్నారు. కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకత్వం పిలుపు మేరకు శంకర్‌పల్లి మండలం నుంచి కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలతో కలిసి ఆయన మహా ధర్నాకు హాజరై పార్టీ నిరసన కార్యక్రమానికి మద్దతు తెలిపారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ నాయకులు మాట్లాడుతూ.. ప్రజలు ఎన్నుకున్న ఎమ్మెల్యేగా, ప్రతిపక్ష నేతగా తన బాధ్యతలను నిర్వర్తించాల్సిన కేసీఆర్ అసెంబ్లీ సమావేశాలకు హాజరు కావడం లేదని విమర్శించారు. ప్రజా సమస్యలపై అసెంబ్లీలో మాట్లాడకుండా పదవిలో కొనసాగడం సరికాదని పేర్కొంటూ, కేసీఆర్ వెంటనే ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. మహా ధర్నాలో మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు, ప్రజాప్రతినిధులు, వివిధ విభాగాల నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. అనంతరం కాంగ్రెస్ శ్రేణులు భారీ ర్యాలీగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో శంకర్పల్లి కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు బొల్లారం వెంకటరెడ్డితో శంకర్‌పల్లి మండలానికి చెందిన కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. ఆ కార్యక్రమంలో సంకేపల్లి గోపాల్, డి.సి.సి. గోపాల్ రెడ్డి, శంకర్ పల్లి మున్సిపల్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు చంద్రమౌళి, గోపులారం సర్పంచ్ రవీందర్ రెడ్డి, గోపులారం మాజీ సర్పంచ్ పొడవు శ్రీనివాస్, రావులపల్లి సర్పంచ్ కృష్ణ మూర్తి, ఉపసర్పంచ్, వెంకట్ రెడ్డి, అలకంగూడ మాజీ సర్పంచ్ నరేందర్ రెడ్డి, టంగుటూరు సర్పంచ్ కృష్ణ రెడ్డి, టంగుటూరు ఉపసర్పంచ్, గోపులారం మాజీ ఎంపీటీసీ సత్యనారాయణ రెడ్డి, టంగుటూరు కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు, శంకర్ పల్లి మండల కాంగ్రెస్ పార్టీ యూత్ అధ్యకులు బొల్లారం ప్రశాంత్ రెడ్డి, మొకిల విలేజ్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గంద్ర సత్యం, పాల్గొనారు.



# భక్తిశ్రద్ధల మధ్య శ్రీ ఓంకారేశ్వర శివాలయం--శ్రీ భక్త మార్కండేయ దేవాలయం నాల్గవ వార్షికోత్సవ వేడుకలు

### ప్రత్యేక పూజల్లో పాల్గొన్న కాంగ్రెస్ సీనియర్ నాయకులు చిట్టిరెడ్డి శ్రీధర్ రెడ్డి

**కూకట్‌పల్లి, సెప్టెంబర్ 06 (క్రైమ్ మిర్రర్) :** శేరిలింగంపల్లి నియోజకవర్గం, వెంకటేశ్వర నగర్ డివిజన్ పాపిరెడ్డినగర్ పరిధిలోని రోడ్ నంబర్--4, సి బ్లాక్‌లోని శ్రీ ఓంకారేశ్వర శివాలయం--శ్రీ భక్త మార్కండేయ దేవాలయం నాల్గవ వార్షికోత్సవ వేడుకలు భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. వార్షికోత్సవాన్ని పురస్కరించుకుని ఆలయంలో ప్రత్యేక పూజలు, ఆధ్యాత్మిక కార్యక్రమాలు నిర్వహించగా, పరిసర ప్రాంతాల నుంచి భక్తులు పెద్ద సంఖ్యలో హాజరై స్వామివారిని దర్శించుకున్నారు. ఈ సందర్భంగా వెంకటేశ్వరనగర్ (కూకట్‌పల్లి) డివిజన్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, పాపిరెడ్డినగర్ పోటీ చేసిన అధ్యక్ష అభ్యర్థి చిట్టిరెడ్డి శ్రీధర్ రెడ్డి ముఖ్యఅతిథిగా హాజరై స్వామివారిని దర్శించుకున్నారు. ఆలయంలో ప్రత్యేక పూజల్లో పాల్గొని ప్రజలందరూ సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో ఉండాలని స్వామివారిని ప్రార్థించారు. వార్షికోత్సవ వేడుకలకు ముఖ్యఅతిథిగా హాజరైన చిట్టిరెడ్డి శ్రీధర్ రెడ్డిని ఆలయ కమిటీ సభ్యులు ఘనంగా సన్మానించారు. శాలువాతో సత్కరించి, పుష్పగుచ్ఛం అందజేసి తమ ఆత్మీయ అభినందనలు తెలిపారు. ఆలయ అభివృద్ధి, ఆధ్యాత్మిక కార్యక్రమాల నిర్వహణకు ప్రతి ఒక్కరూ సహకరించాలని ఈ సందర్భంగా పలువురు ఆకాంక్షించారు. భక్తులతో కళకళలాడిన ఆలయ ప్రాంగణం నాల్గవ వార్షికోత్సవం సందర్భంగా ఆలయ ప్రాంగణం భక్తులతో సందడిగా మారింది. భక్తులు కుటుంబ సమేతంగా ఆలయానికి చేరుకుని స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు. ఆలయ కమిటీ సభ్యులు భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా ఏర్పాట్లు చేశారు.

# రాజేంద్రనగర్ లో కన్నుల పండుగగా గణేష్ ఆగమన్ వేడుకలు



**గండిపేట్,(క్రైమ్ మిర్రర్):** రాజేంద్రనగర్ నియోజకవర్గం శివరాంపల్లి లోని విజయ్ ఆనంద్ గార్డెన్ లో గణేష్ ఆగమన్ వేడుకలు కన్నుల పండుగగా జరిగాయి. శివరాంపల్లి కా రాజా ఏకదంతా యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఈ వేడుకలను అసోసియేషన్ అధ్యక్షుడు పలకల సాయిచంద్ ఆధ్వర్యంలో అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అసోసియేషన్ అధ్యక్షుడు పలకల సాయిచంద్ మాట్లాడుతూ.. గత నాలుగు సంవత్సరాలుగా గణేష్ ఆగమన్ వేడుకలను ఎంతో వైభవంగా, కన్నుల విందుగా నిర్వహిస్తున్నామని తెలిపారు. ఈ వేడుకల కోసం అసోసియేషన్ సభ్యులు సుమారు 30 మంది భక్తిశ్రద్ధలతో కలిసి పనిచేస్తున్నామని చెప్పారు. హైదరాబాద్ నగరంలోనే అత్యంత వైభవంగా, ఆకర్షణీయ లైటింగ్ సెట్టింగ్స్ తో ఈ గణనాథుడికి శివరాంపల్లి కా రాజా అని నామకరణం చేసి వేడుకలు నిర్వహించామని ఆయన తెలిపారు. ఈ ఆగమన్ వేడుకలకు వేలాది మంది భక్తులు తరలివచ్చి విఘ్నేశ్వరుడి ఆశీస్సులు తీసుకున్నారని, స్థానిక ప్రజాప్రతినిధులు కూడా విచ్చేసి గణనాథుడి ఆశీర్వాదం తీసుకున్నారని పలకల సాయిచంద్ పేర్కొన్నారు.

# మంచిరేవుల ఓఆర్ఆర్‌పై ఘోర రోడ్డు ప్రమాదం..

### గుర్తుతెలియని వ్యక్తి మృతి



**గండిపేట్,(క్రైమ్ మిర్రర్):** నార్సింగి పోలీస్ స్టేషన్ పరిధిలోని మంచిరేవుల ఓఆర్ఆర్‌పై ఘోర రోడ్డు ప్రమాదం చోటుచేసుకుంది. రోడ్డు దాటుతున్న గుర్తుతెలియని వ్యక్తిని వేగంగా వచ్చిన కారు ఢీకొట్టడంతో తీవ్ర గాయాలై అతడు అక్కడికక్కడే మృతి చెందాడు. సమాచారం అందుకున్న నార్సింగి పోలీసులు ఘటనాస్థలానికి చేరుకుని పరిశీలించారు. మృతదేహాన్ని స్వాధీనం చేసుకుని పోస్టుమార్టం నిమిత్తం ఉస్మానియా ఆస్పత్రికి తరలించారు. మృతుడి వివరాలు ఇంకా తెలియాల్సి ఉంది. ఈ ఘటనపై కేసు నమోదు చేసిన పోలీసులు ప్రమాదానికి గల కారణాలు, కారును నడిపిన వ్యక్తి వివరాలపై దర్యాప్తు చేస్తున్నారు. ప్రమాదానికి సంబంధించిన సీసీటీవీ దృశ్యాలను పరిశీలిస్తున్నట్లు సమాచారం.

# తెలంగాణ రాష్ట్ర ఓబీసీ ఉద్యోగుల ఫెడరేషన్ ప్రధాన కార్యదర్శిగా ఎస్. రవికుమార్ ముదిరాజ్ ఏకగ్రీవ ఎన్నిక

## కుల గణనలో ఓబీసీ కాలమ్ చేర్చాలి.. క్రీమీలేయర్ విధానాన్ని రద్దు చేయాలి: ఎస్. రవికుమార్ ముదిరాజ్



**కూకట్ పల్లి, సెప్టెంబర్ 06 (క్రైమ్ మిర్రర్):** తెలంగాణ రాష్ట్ర ఓబీసీ ఉద్యోగుల ఫెడరేషన్ ప్రధాన కార్యదర్శిగా ఎస్. రవికుమార్ ముదిరాజ్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఓబీసీ ఉద్యోగులు, ప్రజల సంక్షేమం, హక్కులు, సమస్యల పరిష్కారం కోసం ఫెడరేషన్ నిరంతరం కృషి చేస్తుందని తెలిపారు. దేశవ్యాప్తంగా చేపట్టనున్న కుల గణనలో ఓబీసీల కోసం ప్రత్యేక కాలమ్‌ను తప్పనిసరిగా చేర్చాలని ఆయన డిమాండ్ చేశారు. ఓబీసీల జనాభాకు సంబంధించిన కచ్చితమైన గణాంకాలు అందుబాటులోకి వస్తే, వారి జనాభా ప్రాతిపదికన బడ్జెట్ కేటాయింపులు, సంక్షేమ పథకాలను మరింత సమర్థవంతంగా అమలు చేసే అవకాశం ఉంటుందని పేర్కొన్నారు. అలాగే ఓబీసీలకు అమలవుతున్న క్రీమీలేయర్ విధానాన్ని తక్షణమే రద్దు చేయాలని కేంద్ర ప్రభుత్వాన్ని కోరారు. జాతీయ వెనుకబడిన తరగతుల కమిషన్ (ఎన్ సి బి సి) విషయంలోనూ కేంద్ర ప్రభుత్వం తక్షణ చర్యలు తీసుకోవాలని రవికుమార్ ముదిరాజ్ డిమాండ్ చేశారు. గత కొంతకాలంగా కమిషన్‌లో పూర్తి స్థాయి సభ్యుల నియామకం జరగకపోవడం వల్ల ఓబీసీ ఉద్యోగ సంఘాలు, అసోసియేషన్లు అనేక సమస్యలను ఎదుర్కొంటున్నాయని తెలిపారు. వెంటనే ఎన్‌సీబీసీకి పూర్తి స్థాయి బాడీని నియమించాలని కోరారు. తెలంగాణ రాష్ట్రంలోని అన్ని కేంద్ర ప్రభుత్వ కార్యాలయాలు, ప్రభుత్వ రంగ సంస్థలు (పి ఎస్ యు ఎస్) ఇతర కేంద్ర సంస్థలను ఎన్‌సీబీసీ బృందం క్షేత్రస్థాయిలో సందర్శించాలని ఆయన కోరారు. ఆయా సంస్థల్లో ఓబీసీ ఉద్యోగులకు అందుతున్న అవకాశాలు, రిజర్వేషన్ల అమలు, ఎదురవుతున్న సమస్యలను ప్రత్యక్షంగా పరిశీలించాల్సిన అవసరం ఉందన్నారు. క్షేత్రస్థాయిలో సమస్యల సేకరణ రాష్ట్రంలోని ప్రభుత్వ, ప్రైవేటు, కేంద్ర ప్రభుత్వ సంస్థలను స్వయంగా సందర్శించి ఓబీసీ ఉద్యోగులు ఎదుర్కొంటున్న సమస్యలను క్షేత్రస్థాయిలో సేకరిస్తానని ఎస్. రవికుమార్ ముదిరాజ్ తెలిపారు. సేకరించిన సమస్యలను సమగ్ర నివేదికగా రూపొందించి, త్వరలోనే ప్రధానమంత్రి నరేంద్ర మోదీని కలిసి ఓబీసీ ఉద్యోగులు, ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను ఆయన దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి కృషి చేస్తానని స్పష్టం చేశారు. ఓబీసీల హక్కులు, సంక్షేమం, సామాజిక న్యాయం కోసం తెలంగాణ రాష్ట్ర ఓబీసీ ఉద్యోగుల ఫెడరేషన్‌ను మరింత బలోపేతం చేసి, రాష్ట్రవ్యాప్తంగా విస్తృత కార్యాచరణ చేపడతామని రవికుమార్ ముదిరాజ్ పేర్కొన్నారు.



# కాకతీయ స్కూల్ కరస్పాండెంట్ మల్లెల శ్రీనివాస్ రెడ్డికి ఉత్తమ ఉపాధ్యాయ పురస్కారం

**గండిపేట్,(క్రైమ్ మిర్రర్):** విద్యా రంగంలో విశిష్ట సేవలు అందిస్తూ, వేలాది మంది విద్యార్థుల భవిష్యత్తుకు బంగారు బాటలు వేస్తున్న రాజేంద్రనగర్ నియోజకవర్గ మైలర్ దేవ్ పల్లి విభాగం పరిధి మధుబన్ కాలనీ లోని కాకతీయ ఉన్నత పాఠశాల కరస్పాండెంట్ మల్లెల శ్రీనివాస్ రెడ్డి అరుదైన గౌరవాన్ని దక్కించుకున్నారు. యోగా అలాగే విద్యా సమస్యల ఆత్మీయ సమ్మేళనం సందర్భంగా ఆయనను ఉత్తమ ఉపాధ్యాయ పురస్కారానికి ఎంపిక చేశారు. శనివారం కవ్వాడిగూడ లోని టీజీవో కంట్రోల్ హాల్ లో అత్యంత వైభవంగా జరిగిన ఈ కార్యక్రమంలో కేంద్ర మంత్రి జి. కిషన్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై, శ్రీనివాస్ రెడ్డిని శాలువా, జ్ఞాపికతో ఘనంగా సత్కరించారు. గత 10 సంవత్సరాలుగా విద్యా రంగానికి మల్లెల శ్రీనివాస్ రెడ్డి అందిస్తున్న సేవలు అపారమైనవి. కేవలం పుస్తకాల పాఠాలకే పరిమితం కాకుండా విద్యార్థుల్లో నైతిక విలువలు, సంస్కారం, మాతృభాష తెలుగుపై అభిమానం పెంపొందించడంలో ఆయన కీలక పాత్ర పోషించారు. సమాజానికి ఉపయోగపడే ఉత్తమ పౌరులుగా విద్యార్థులను తీర్చిదిద్దడమే ధ్యేయంగా ఆయన సాగిస్తున్న కృషిని మైలార్‌దేవ్‌పల్లి విభాగం ప్రజలు, విద్యార్థుల తల్లిదండ్రులు ముక్తకంఠంతో కొనియాడారు. ఈ పురస్కారం లభించడం పట్ల కాకతీయ పాఠశాల యాజమాన్యం, ఉపాధ్యాయులు, విద్యార్థులు, తల్లిదండ్రులు తీవ్ర హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా మల్లెల శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ.. ఉత్తమ ఉపాధ్యాయుడిగా ఎంపిక కావడం, అదీ కేంద్ర మంత్రి జి. కిషన్ రెడ్డి చేతుల మీదుగా సన్మానం అందుకోవడం నా జీవితంలో మర్చిపోలేని మధురానుభూతి అని తెలిపారు. ఈ గౌరవం మా కాకతీయ ఉన్నత పాఠశాలకు, ఉపాధ్యాయ బృందానికి దక్కిన గుర్తింపు అని పేర్కొన్నారు. విద్యార్థుల ఉజ్వల భవిష్యత్తు కోసం మరింత బాధ్యతతో పనిచేయడానికి ఈ పురస్కారం నాకు ఎంతో స్ఫూర్తినిచ్చింది అని ఆనందం వ్యక్తం చేశారు.



# హామీలు ఘనం అమలు శూన్యం

**గండిపేట్,(క్రైమ్ మిర్రర్):** తెలంగాణ తొలి ముఖ్యమంత్రి, భారత రాష్ట్ర సమితి పార్టీ అధ్యక్షుడు కల్వకుంట్ల చంద్రశేఖర రావు ప్రజల క్షేమం కోరి ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలను అయిష్టతతో కొనసాగించకుండా కళ్ల బొల్లి మాటలతో 6 గ్యారంటీలు, 420 హామీలు అమలు పరుస్తామని నమ్మబలికి, మోసపూరితముగా వ్యవహరిస్తూ.. హామీలు ఘనం, అమలు శూన్యం ! మాటల్లో వేల కోట్లు, చేతల్లో మొండి చెయ్యిగా వ్యవహరిస్తు, నీచ నికృష్ట నిరంకుశ పాలనకు 1000 రోజులు గడిచినను ప్రజల మేలుకోరి కాంగ్రెస్ నాయకులు పరిపాలనను కొనసాగించకుండా తీవ్ర అసంతృప్తితో ఉన్న ప్రజల బాగోగులు చూడకుండా పాలనను కొనసాగిస్తున్న దరిమిలా మణికొండ, నెక్నాంపూర్ మున్సిపల్ డివిజన్ల నాయకులు, పార్టీ శ్రేణులు, కార్యకర్తలు, మద్దతు దారులు, సానుభూతి పరులు కలసి కట్టుగా ఆదివారం రోజున చిత్రపురి బస్తీ దవాఖానాకు సందర్శించడం, సుమారు 80 మంది ప్రజలు సౌకర్య వంతముగా సేవలను పొందుతున్న పని తీరును పరిశీలించడం జరిగినది. తదనంతరం వీధి దీపాలు, ట్రాఫిక్ సమస్యలు, రోడ్డు గుంతల సమాచారం సేకరించడానికి గానూ బి.ఆర్.సి వద్దకు చేరుకోగా అక్కడ చెత్తా చెదారం నిప్పుల కొలిమిని చూసి సదరు అద్యక్షుని కలువడం జరిగినధి, మున్సిపల్ శాఖ పట్టించు కోనందున తమ సిబ్బందితో ప్రతి వారం చెత్తా చెదారంను అగ్నికి ఆహుతి చేస్తున్నామని తెలిపారు. నిరసన కార్యక్రమంలో భాగంగా ప్రఖ్యాతీ గాంచిన పైప్ లైన్ రహదారి గుండా వెళ్లగా రహదారి మొత్తం చిన్నా చితక గుంతలతో, ట్రాఫిక్ సమస్య తీవ్రంగా ఉందని, వీధి దీపాలు అక్కడక్కడా లేకపోవడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని స్థానికు ఫ్రెండ్స్ కాలనీ ప్రజలు తెలియ పరిచారు. ప్రజల సమస్యలను పరిష్కరించడంలో వారి మేలుకోరి చేపట్టిన భారత రాష్ట్ర సమితి పార్టీ మణికొండ, నెక్నంపుర్ డివిజన్ నాయకులు పోరుబాట ప్రదర్శనలో గుట్టమీది నరేందర్, అందె లక్ష్మణ్ రావు, షకీలా రెడ్డి, సుమనళిని, యాలాల కిరణ్, చెరుకూరి బాలాజీ, రమణ మూర్తి, బాబు రావు, షేక్ ఆరిఫ్, భాను చందర్, కిరణ్, ఆదిత్య, చారి తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ 1000 రోజుల పాలన దగా, మోసమే

## ఇచ్చిన ఏ ఒక్క హామీని నెరవేర్చని రేవంత్ రెడ్డి ప్రభుత్వం

## చెన్నూర్ అభివృద్ధి పనులను మంత్రి వివేక్ అడ్డుకుంటున్నారు: బాల్క సుమన్

## సింగరేణిని వినాశనం వైపు తీసుకెళ్తున్నారు: కొప్పుల ఈశ్వర్




**రామకృష్ణాపూర్ సెప్టెంబర్ 6 (క్రైమ్ మిర్రర్):** కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 1000 రోజులు పూర్తయినా ప్రజలకు ఇచ్చిన హామీలను పూర్తిస్థాయిలో అమలు చేయలేదని బీఆర్ఎస్ నాయకులు విమర్శించారు. ఆరు గ్యారెంటీలతో పాటు 420 హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రజలను దగా చేసిందని ఆరోపించారు. బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పిలుపు మేరకు జిల్లాలో కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యాలను ఎండగడుతూ పలు నిరసన కార్యక్రమాలు నిర్వహించారు.

**హామీల అమలులో ప్రభుత్వం విఫలం: బాల్క సుమన్**

క్యాతనపల్లిలోని తన నివాసంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో చెన్నూర్ మాజీ ఎమ్మెల్యే, మాజీ ప్రభుత్వ విప్ బాల్క సుమన్ మాట్లాడుతూ.. కాంగ్రెస్ 1000 రోజుల పాలనలో తెలంగాణ అభివృద్ధి కుంటుపడిందని ఆరోపించారు. సెప్టెంబరు 2 నుంచి 8 వరకు కాంగ్రెస్ వైఫల్యాలను ప్రజల్లోకి తీసుకెళ్లేందుకు వివిధ కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. చెన్నూర్‌లో 420 హామీల ఫ్లెక్సీలతో ర్యాలీ, జైపూర్‌లో రైతు సదస్సు, రామకృష్ణాపూర్‌లో మహిళా సదస్సు, మంచిర్యాలలో నిరుద్యోగ ర్యాలీ నిర్వహించామని చెప్పారు. సింగరేణి ప్రాంతంలో కార్మికులను చైతన్యపరిచే సదస్సులు నిర్వహిస్తున్నామని తెలిపారు. ప్రజా సమస్యలపై ఎంపీడీవో, కలెక్టరేట్ కార్యాలయాల్లో ప్రజావాణిలో వినతిపత్రాలు అందజేయనున్నట్లు పేర్కొన్నారు. హైదరాబాద్‌లో హైడ్రా చర్యల నుంచి గ్రామీణ ప్రాంతాల్లో 22ఏ కింద భూములను నిషేధిత జాబితాలో చేర్చడం వరకు పేదలు, రైతులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆరోపించారు. గతంలో వైభవంగా ఉన్న సింగరేణిని ప్రస్తుతం కుంభకోణాలకు కేంద్రంగా మార్చారని విమర్శించారు.

**మంత్రి వివేక్‌పై బాల్క సుమన్ ఆరోపణలు**

చెన్నూర్ నియోజకవర్గంలో మంత్రి గడ్డం వివేక్ వెంకటస్వామి అభివృద్ధి పనులను నిలిపివేస్తున్నారని బాల్క సుమన్ ఆరోపించారు. అసెంబ్లీ ఎన్నికల సమయంలో 40 వేల ఉద్యోగాలు ఇస్తామని హామీ ఇచ్చి ఒక్క నిరుద్యోగికీ ఉద్యోగం ఇవ్వలేదన్నారు. చెన్నూర్‌లో ఫ్యాక్టరీ ఏర్పాటు చేస్తామని చెప్పి అమేథీలో ఏర్పాటు చేశారని పేర్కొంటూ దీనిపై శ్వేతపత్రం విడుదల చేయాలని డిమాండ్ చేశారు. బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో చేపట్టిన రూ. 1,749 కోట్ల చెన్నూర్ ఎత్తిపోతల పథకం పనులను నిలిపివేశారని ఆరోపించారు. మందమర్రి శిర్కే క్వార్టర్స్‌లో కమ్యూనిటీ హాల్, చెన్నూర్ కేసీఆర్ పార్కు నిర్వహణను పట్టించుకోవడం లేదన్నారు. జీవో 76 కింద రామకృష్ణాపూర్‌లో డీడీలు చెల్లించిన కుటుంబాలకు పట్టాలు ఇవ్వలేదని తెలిపారు. సింగరేణిలోని 8,252 క్వార్టర్లను రిటైర్డ్ కార్మికులకు కేటాయించాలని గతంలో కోరినా స్పందన లేదన్నారు. చెన్నూర్‌లో బస్‌డిపో, 100 పడకల ఆసుపత్రి, సమీకృత కూరగాయల--మాంసాహార మార్కెట్లు, రెవెన్యూ డివిజన్, కొత్త మండలాలు, గ్రంథాలయ భవనాల వంటి పనులు నిలిచిపోయాయని ఆరోపించారు.

**సింగరేణిని వినాశనం వైపు తీసుకెళ్తున్నారు: కొప్పుల ఈశ్వర్**

మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్ మాట్లాడుతూ.. కాంగ్రెస్ ప్రభుత్వం కార్మికులకు ఇచ్చిన హామీలను నెరవేర్చలేదని విమర్శించారు. జీవో 76 కింద పట్టాలు ఇవ్వకపోవడం, మెడికల్ బోర్డు నిర్వహణలో సమస్యలతో కార్మికులు ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. కేసీఆర్ హయాంలో తెలంగాణ అభివృద్ధిలో ముందంజలో నిలిచిందని, కాంగ్రెస్ 1000 రోజుల పాలన విఫలమైందని విమర్శించారు. రైతులు, విద్యార్థులు, నిరుద్యోగులు, ఆటో కార్మికులు, సింగరేణి కార్మికుల సమస్యలపై బీఆర్ఎస్ పోరాటాన్ని మరింత ఉధృతం చేస్తుందని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమాల్లో బీఆర్ఎస్ నాయకులు మూల రాజిరెడ్డి,, కార్మిక సంఘాల నాయకులు మిర్యాల రాజిరెడ్డి ,మున్సిపల్ చైర్ పర్సన్ సంధ్యారాణి, బిఆర్ఎస్ కౌన్సిలర్లు నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.



# ఘనంగా ఓనం వేడుకలు

## కేరళ సౌహృద కళావేది ఆధ్వర్యంలో వేడుకలు..

## పాల్గొన్న మాజీ కార్పొరేటర్ సింధు ఆదర్శ్ రెడ్డి

పటాన్‌చెరు, క్రైమ్ మిర్రర్ ప్రతినిధి, సెప్టెంబర్ 06: కేరళ సౌహృద కళావేది ఆధ్వర్యంలో శ్రీ బాలాజీ గార్డెన్స్‌లో నిర్వహించిన ఓనం వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమానికి భారతి నగర్ డివిజన్ మాజీ కార్పొరేటర్ సింధు ఆదర్శ్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా కేరళ సంప్రదాయాలను ప్రతిబింబించే సాంస్కృతిక కార్యక్రమాలను వీక్షించిన సింధు ఆదర్శ్ రెడ్డి, నిర్వాహకులు, కేరళ సోదర సోదరీమణులకు ఓనం శుభాకాంక్షలు తెలిపారు. ఓనం పండుగ ప్రజల మధ్య సోదరభావం, ఐక్యత, సాంస్కృతిక సౌహార్దాన్ని పెంపొందిస్తుందని పేర్కొన్నారు. పటాన్‌చెరు నియోజకవర్గంలో వివిధ రాష్ట్రాలు, ప్రాంతాలకు చెందిన ప్రజలు సోదరభావంతో కలిసి జీవించడం ప్రత్యేకతగా అభివర్ణించారు. వేడుకలను ఘనంగా నిర్వహించిన కేరళ సౌహృద కళావేది సభ్యులను అభినందించారు. ఈ కార్యక్రమంలో నిర్వాహకులు గోషి, రవీందర్, బిన్నీతో పాటు సభ్యులు, స్థానిక నాయకులు, ప్రజలు పాల్గొన్నారు.



# బాల్య వివాహాల నిర్మూలనకు భువన్ రిభు పోరాటం అంతర్జాతీయ గుర్తింపు

**గండిపేట్,(క్రైమ్ మిర్రర్):** బాల్య వివాహాల నిర్మూలన కోసం జస్ట్ రైట్స్ ఫర్ చిల్డ్రన్ వ్యవస్థాపకుడు భువన్ రిభు సాగించిన నిరంతర పోరాటానికి అంతర్జాతీయ గుర్తింపు లభించడం పట్ల అశ్రిత సామాజిక సంస్కరణ ఏకీకరణ ఆలోచన సంఘం హర్షం వ్యక్తం చేసింది. నవంబర్ 27ను అంతర్జాతీయ బాల్య వివాహాల నిర్మూలన దినోత్సవంగా గుర్తించే దిశగా ఐక్యరాజ్యసమితి తీసుకున్న నిర్ణయాన్ని స్వాగతించింది. పిల్లల న్యాయమైన హక్కుల పరిరక్షణ, బాల్య వివాహాల నిర్మూలన కోసం భువన్ రిభు నేతృత్వంలో సాగుతున్న ఉద్యమం దేశవ్యాప్తంగా విస్తరించిందని అశ్రిత ప్రతినిధులు పేర్కొన్నారు. ఈ ఉద్యమాన్ని అంతర్జాతీయ స్థాయికి తీసుకెళ్లేందుకు చేసిన కృషికి భువన్ రిభు, జస్ట్ రైట్స్ ఫర్ చిల్డ్రన్ సంస్థకు అశ్రిత తరపున ప్రత్యేక ధన్యవాదాలు, హృదయపూర్వక అభినందనలు తెలిపారు. అశ్రిత డైరెక్టర్ ఎస్. నాగరాజు మాట్లాడుతూ.. బాల్య వివాహాల నిర్మూలనకు చట్టపరమైన చర్యలతో పాటు సామాజిక చైతన్యం అవసరమన్నారు. పాఠశాలలు, పంచాయతీలు, గ్రామాల స్థాయిలో అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తూ బాలికల విద్యను కొనసాగించేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. హైదరాబాద్ జిల్లాలో అశ్రిత ఆధ్వర్యంలో ఇప్పటివరకు 242 బాల్య వివాహాలను అడ్డుకున్నట్లు తెలిపారు. అశ్రిత కార్యక్రమ నిర్వాహకుడు వి. పర్వతాలు మాట్లాడుతూ.. బాల్య వివాహాలను అరికట్టేందుకు గ్రామస్థాయి నుంచి విస్తృతంగా అవగాహన కల్పిస్తున్నట్లు తెలిపారు. ప్రతి బాలికకు విద్య, రక్షణ, సమాన అవకాశాలు అందేలా సమాజంలోని అన్ని వర్గాలు భాగస్వాములు కావాలని కోరారు. అశ్రిత సమన్వయకర్త మాధవి రెడ్డి మాట్లాడుతూ.. బాల్య వివాహాలను కేవలం సామాజిక సమస్యగా కాకుండా బాలల హక్కుల ఉల్లంఘనగా చూడాల్సిన అవసరం ఉందన్నారు. బాల్య వివాహాలు జరగకుండా ముందస్తు చర్యలు తీసుకోవడంతో పాటు పిల్లల హక్కుల పరిరక్షణకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని కోరారు. భువన్ రిభు, జస్ట్ రైట్స్ ఫర్ చిల్డ్రన్ సంస్థకు అశ్రిత తరపున ప్రత్యేక ధన్యవాదాలు, అభినందనలు తెలియజేస్తూ.. బాలల న్యాయమైన హక్కుల కోసం సాగుతున్న ఉద్యమం మరింత బలోపేతం కావాలని, బాల్య వివాహాలు లేని సమాజ నిర్మాణం కోసం ఈ కృషి మరింత విస్తరించాలని ఆకాంక్షించారు.

# రైతుల నోట్లో మట్టి కొడుతున్న ప్రభుత్వం!

## కాళేశ్వరం నీటిని మళ్లించి గుండాల రైతులను ఆదుకోవాలి

## సాగునీరు విడుదల చేయకపోతే ఉద్యమం తప్పదు: మాజీ ఎమ్మెల్యే బూడిద బిక్షమయ్య గౌడ్

**గుండాల సెప్టెంబర్ 06(క్రైమ్ మిర్రర్):** వర్షాభావ పరిస్థితులతో రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నా ప్రభుత్వం సాగునీటి విషయంలో నిర్లక్ష్యం వహిస్తోందని మాజీ ఎమ్మెల్యే బూడిద బిక్షమయ్య గౌడ్ మండిపడ్డారు. యాదాద్రి భువనగిరి జిల్లా గుండాల మండలంలోని పలు గ్రామాల్లో ఆయన పర్యటించి రైతుల పరిస్థితులను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఎల్‌నినో ప్రభావంతో వర్షాలు సరిగా కురవకపోవడంతో రైతులు తీవ్ర ఆందోళనలో ఉన్నారని అన్నారు. పంటలకు సాగునీరు అందించాల్సిన ప్రభుత్వం పట్టించుకోకపోవడం బాధాకరమని విమర్శించారు. కాళేశ్వరం నీరు వృథాగా సముద్రంలో కలుస్తున్న పరిస్థితి ఉన్నప్పుడు.. ఆ నీటిని రైతులకు అందించడంలో ప్రభుత్వానికి ఉన్న ఇబ్బంది ఏమిటని ప్రశ్నించారు. కాళేశ్వరం నీటిని మల్లన్నసాగర్‌కు మళ్లించి, అక్కడి నుంచి గంధమల్ల--కొండపోచమ్మ ప్రాంతాలకు తరలిస్తే గుండాల మండలంలోని రైతులకు సాగునీటి సమస్యకు పరిష్కారం లభిస్తుందని సూచించారు.



**"రైతుల నోట్లో మట్టి కొట్టొద్దు"**

రైతుల కష్టాలను ప్రభుత్వం తక్షణమే గుర్తించి సాగునీటిని విడుదల చేయాలని బూడిద బిక్షమయ్య గౌడ్ డిమాండ్ చేశారు. రైతుల నోట్లో మట్టి కొట్టే విధంగా వ్యవహరించకుండా, వెంటనే సాగునీటి సమస్యకు పరిష్కారం చూపాలని కోరారు. సాగునీరు విడుదల చేయడంలో ప్రభుత్వం ఇంకా జాప్యం చేస్తే రైతుల పక్షాన పెద్ద ఎత్తున పోరాటం చేపట్టాల్సి వస్తుందని హెచ్చరించారు. "నీరు విడుదల చేయకపోతే ఊరుకునే ప్రసక్తే లేదు" అని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పీటీసీ మందడి రామకృష్ణారెడ్డి, సీనియర్ నాయకులు మద్దుల బాల్‌రెడ్డి, వివిధ గ్రామాల సర్పంచులు, ఉప సర్పంచులు, మాజీ ఎంపీటీసీలు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# రహదారి భద్రతపై ఓఆర్ఆర్ వద్ద అవగాహన

**గండిపేట్, (క్రైమ్ మిర్రర్):** అవుటర్ రింగ్ రోడ్డు ఎంట్రీ, ఎగ్జిట్ పాయింట్ల వద్ద శంషాబాద్ వద్ద ట్రాఫిక్ పోలీసులు, ఐఆర్ బి అధికారులు సంయుక్తంగా రోడ్డు భద్రత అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వాహనదారులకు ఓఆర్ఆర్ పై వాహనాలను నిలపవద్దు లేదా పార్కింగ్ చేయవద్దు అనే ముఖ్యమైన భద్రతా సూచనలతో కూడిన కరపత్రాలను పంపిణీ చేశారు. వాహనదారులకు సురక్షితమైన డ్రైవింగ్ విధానాలు, ట్రాఫిక్ నిబంధనల పాటింపు, వాహనాలు నిలపకుండా ఉండటం తదితర అంశాలపై అవగాహన కల్పించారు. ఓఆర్ఆర్ పై ట్రాఫిక్ రాకపోకలు సజావుగా, సురక్షితంగా సాగేందుకు ప్రతి ఒక్కరూ ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని అర్జీఐఏ ట్రాఫిక్ పిఎస్ ఎస్ హెచ్ ఓ ప్రమోద్ కుమార్ సూచించారు.




# నార్సింగిలో వైభవంగా శ్రీకృష్ణ జన్మాష్టమి ఉట్ల సంబరాలు

**గండిపేట్,(క్రైమ్ మిర్రర్):** నార్సింగి పురపాలక పరిధిలో శ్రీకృష్ణ జన్మాష్టమి పర్వదినాన్ని పురస్కరించుకుని ఉట్ల పండుగ వేడుకలను స్థానిక ప్రజలు, నాయకులు అత్యంత వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన ఉట్లోట్టే కార్యక్రమంలో యువకులు, భక్తులు ఉత్సాహంగా పాల్గొని ఉట్లను కొట్టేందుకు పోటీ పడ్డారు. ఈ వేడుకలకు ముఖ్య అతిథులుగా నార్సింగి మార్కెట్ కమిటీ డైరెక్టర్ కోట వేణు గౌడ్, ప్రముఖ ప్రజాప్రతినిధులు, నాయకులు క్యాతం అశోక్ యాదవ్, గిరిధర్ రెడ్డి, జల్లి వెంకటేష్, వినోద్ కుమార్ హాజరయ్యారు. వీరితో పాటు మాజీ ఎంపీటీసీలు సాయిరాం, సంధ్య రాము తదితరులు పాల్గొని వేడుకల్లో సందడి చేశారు. స్థానిక నాయకులు, ప్రజలు పెద్ద సంఖ్యలో తరలివచ్చి ఈ ఆధ్యాత్మిక సంబరాల్లో పాల్గొనడంతో నార్సింగిలో పండగ వాతావరణం నెలకొంది.



# ఖానాపూర్‌లో చర్చి స్థలంలో చొరబాటు.. సీసీ కెమెరాలు, కార్యాలయ తలుపులు ధ్వంసం




**గండిపేట్,(క్రైమ్ మిర్రర్):** నార్సింగి సర్కిల్ గండిపేట మండలం ఖానాపూర్ గ్రామంలోని బాప్టిస్ట్ చర్చి స్థలంలోకి అక్రమంగా ప్రవేశించి ఆస్తులను ధ్వంసం చేశారంటూ చర్చి ఎగ్జిక్యూటివ్ కమిటీ సభ్యులు నార్సింగి పోలీసులకు ఫిర్యాదు చేశారు. చర్చి కమిటీ ఫిర్యాదు ప్రకారం.. సెప్టెంబర్ 5న మధ్యాహ్నం రామేశ్వరం నర్సింహతో పాటు మరికొందరు చర్చి ప్రాంగణంలోకి అనుమతి లేకుండా ప్రవేశించి సొసైటీ ఫ్లెక్సీలు, బ్యానర్లు ఏర్పాటు చేశారని పేర్కొన్నారు. విషయం తెలుసుకున్న చర్చి ప్రతినిధులు అక్కడికి చేరుకుని వాటిని తొలగించినట్లు తెలిపారు. అదే రోజు రాత్రి సుమారు 9.30 గంటల సమయంలో రామేశ్వరం నర్సింహతో పాటు మొత్తం 22 మంది మళ్లీ చర్చి ప్రాంగణంలోకి వచ్చి సీసీ కెమెరాలను ధ్వంసం చేశారని, ఎగ్జిక్యూటివ్ కమిటీ కార్యాలయ తలుపులు పగులగొట్టి లోపల ఉన్న ఫర్నిచర్‌ను ధ్వంసం చేశారని ఫిర్యాదులో పేర్కొన్నారు. అంతేకాకుండా చర్చి ప్రాంగణంలోని శిలాఫలకాన్ని కూడా ధ్వంసం చేశారని ఆరోపించారు. అడ్డుకున్న తమను సదరు వ్యక్తులు బెదిరించారని చర్చి కమిటీ సభ్యులు పోలీసులకు తెలిపారు. చర్చి ఆస్తులకు, తమ ప్రాణాలకు రక్షణ కల్పించడంతో పాటు బాధ్యులపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని నార్సింగి పోలీసులను కోరారు. చర్చి భూమి ఖానాపూర్ గ్రామంలోని సర్వే నంబర్ 220లో మొత్తం 26 గుంటల విస్తీర్ణంలో ఉందని, 1991లో రిజిస్టర్డ్ సేల్ డీడ్ ద్వారా కొనుగోలు చేసినట్లు ఫిర్యాదులో పేర్కొన్నారు

# శ్రీ భగవద్ సద్గురు స్వామి వారి నూతన భవన ప్రారంభోత్సవ కార్యక్రమం

**గండిపేట్,(క్రైమ్ మిర్రర్):** మణికొండలో జరిగిన శ్రీ భగవద్ సద్గురు స్వామి వారి నూతన భవన ప్రారంభోత్సవ కార్యక్రమం అత్యంత వైభవంగా జరిగింది. ఈ పవిత్ర కార్యక్రమానికి ముఖ్య నాయకులు, భక్తులు హాజరై స్వామివారి ఆశీస్సులు తీసుకున్నారు. ఈ కార్యక్రమంలో గౌరవ ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్, కొకాపేట్ చంద్రశేఖర్, సూర్యప్రకాశ్, అమర్, మణికొండ మాజీ కౌన్సిలర్ రామకృష్ణ రెడ్డి, అగ్రికల్చర్ మార్కెట్ డైరెక్టర్ లక్ష్మిశ్రీ, శైలజ, ఇంద్రాణి, సావిత్రి, గంగ, శ్రావణ్, శ్రీరాములు, తదితర సాగర సంఘం నాయకులు, కాంగ్రెస్ నాయకులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. స్వామివారి ఆశీస్సులు అందరిపై ఎల్లప్పుడూ ఉండాలని ఈ సందర్భంగా నాయకులు ఆకాంక్షించారు.





# మందమర్రి తహసీల్దార్‌ను వెంబడించిన అనుమానిత వ్యక్తులు

## "పోలీసులకు ఫిర్యాదు




**రామకృష్ణాపూర్ సెప్టెంబర్ 6 (క్రైమ్ మిర్రర్):** విధులు ముగించుకుని ఇంటికి వెళు_న్న తనను అనుమానిత వ్యక్తులు కారులో వెంబడించారని మందమర్రి మండల తహసీల్దార్ పి. సతీష్ శర్మ ఆదివారం రామకృష్ణాపూర్ పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశారు. తనను ఎందుకు అనుసరించారో, దీని వెనుక కారణాలను విచారించి చర్యలు తీసుకోవాలని కోరారు. శనివారం రాత్రి 8.30 గంటల సమయంలో ఓ మహిళా భవనంలో అక్రమ బియ్యం రవాణా జరుగుతోందంటూ తనకు ఫోన్ కాల్ వచ్చిందని తహసీల్దార్ తెలిపారు. అనుమానంతో మందమర్రి ఎస్ఐ సహాయంతో కస్తూరిబా పాఠశాల ప్రాంతంలో పరిశీలించగా.. అక్కడ ఎలాంటి అక్రమ రవాణా జరగడం లేదని సిబ్బంది నిర్ధారించినట్లు పేర్కొన్నారు. అనంతరం విధులు ముగించుకుని కారులో రామకృష్ణాపూర్‌లోని తన ఇంటికి వెళు_ండగా.. అనుమానిత వ్యక్తులు ప్రయాణిస్తున్నట్లు భావించిన కారు తనను అనుసరిస్తున్నట్లు గమనించానని ఫిర్యాదులో పేర్కొన్నారు. ఇంటికి చేరుకుని లోపలికి వెళ్లినప్పటికీ ఆ కారు ఇంటి సమీపంలోనే నిలిపి ఉంచారని తెలిపారు. కొద్దిసేపటి తర్వాత బైక్‌పై వచ్చిన మరో వ్యక్తి ఆ కారులో ఎక్కి కూర్చున్నట్లు వివరించారు. తర్వాత తాను బైక్‌పై శ్రీనివాస గార్డెన్ సమీపంలో ఉన్న తన కుటుంబ సభ్యుల ఇంటికి వెళ్లినప్పటికీ.. అదే కారు తనను అనుసరిస్తూ అక్కడికి వచ్చి వేచి ఉన్నట్లు తహసీల్దార్ తెలిపారు. రాత్రి 10.30 గంటల నుంచి తెల్లవారుజామున 3.30 గంటల వరకు కారు అక్కడే ఉన్నట్లు పేర్కొన్నారు. తనకు ఎవరితోనూ వ్యక్తిగత శత్రుత్వం, వివాదం లేదని తహసీల్దార్ తెలిపారు. అలాంటప్పుడు తనను ఎందుకు అనుసరించారో విచారించి వాస్తవాలను వెలుగులోకి తీసుకురావాలని కోరారు. తన విధుల్లో ఏమైనా తప్పు చేసి ఉంటే చట్టప్రకారం చర్యలకు సిద్ధంగా ఉన్నానని స్పష్టం చేశారు. ఫిర్యాదు స్వీకరించిన ఎస్ఐ శ్రీధర్ ఈ ఘటనపై విచారణ చేపట్టి చర్యలు తీసుకుంటామని తెలిపారు.



## CPS రద్దు చేసి ఓపీఎస్‌ను పునరుద్ధరించాలి

### ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్‌కు ఉద్యోగ సంఘం వినతి..!

**జగిత్యాల జిల్లా బ్యూరో (క్రైమ్ మిర్రర్):** తెలంగాణలో అంతులేని చందా పెన్షన్ విధానాన్ని తక్షణమే రద్దు చేసి, పాత పెన్షన్ విధానాన్ని పునరుద్ధరించాలని కోరుతూ తెలంగాణ స్టేట్ కాంట్రిబ్యూటరీ పెన్షన్ స్కీమ్ ఎంప్లాయీస్ యూనియన్ (టీఎస్సీపీఎస్ఈయూ) జగిత్యాల జిల్లా శాఖ ఆధ్వర్యంలో ఆదివారం జగిత్యాల నియోజకవర్గ శాసనసభ్యులు డాక్టర్ సంజయ్ కుమార్‌కు వారి కార్యాలయంలో వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా సంఘం నాయకులు మాట్లాడుతూ, కాంగ్రెస్ పార్టీ తమ ఎన్నికల హామీల మేనిఫెస్టోలో ఇచ్చిన మాట ప్రకారం చందా పెన్షన్ విధానాన్ని రద్దు చేయాలని కోరారు. ప్రభుత్వ ఉద్యోగులు, ఉపాధ్యాయుల సామాజిక భద్రత మరియు భవిష్యత్తు జీవనాధారం ఈ విధానం వల్ల తీవ్ర ఆందోళనలో పడిందని ఆవేదన వ్యక్తం చేశారు. పదవీ విరమణ తర్వాత ఉద్యోగుల కుటుంబాలకు ఆర్థిక భరోసా కల్పించేది పాత పెన్షన్ విధానమేనని స్పష్టం చేశారు. ప్రజా పాలన ప్రభుత్వం ఇచ్చిన హామీని నెరవేర్చేలా రాబోయే అసెంబ్లీ సమావేశాల్లో ఈ అంశాన్ని ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లాలని ఎమ్మెల్యేను కోరారు. ఈ కార్యక్రమంలో సంఘం జిల్లా అధ్యక్షుడు గంగాధరి మహేష్, ప్రధాన కార్యదర్శి సర్వ సతీష్, కోశాధికారి గొల్లపల్లి మహేష్ గౌడ్, రాష్ట్ర నాయకులు బోగ శ్రీను, సందుభట్ల రమేష్, చుక్క కిరణ్ తదితర ఉపాధ్యాయ, ఉద్యోగ సంఘం ప్రతినిధులు పాల్గొన్నారు.

## రౌడీషీటర్ హత్య కేసులో ముగ్గురు నిందితుల అరెస్ట్



**గండిపేట్,(క్రైమ్ మిర్రర్):** మైలార్ దేవ్ పల్లి పోలీసు స్టేషన్ పరిధిలోని పల్లె చెరువు సమీపంలో జరిగిన మహమ్మద్ ఖాజీ సోహైల్ అనే రౌడీషీటర్ హత్య కేసును పోలీసులు ఛేదించారు. పాత కక్షలు, గంజాయి విక్రయాల వివాదాల వల్ల ఈ హత్య జరిగింది. సెప్టెంబర్ ఒకటిన రాత్రి నిందితులు, బాధితుడు కలసి మద్యం సేవించారు. అనంతరం సెప్టెంబర్ రెండున తెల్లవారుజామున రెండు గంటలకు మహమ్మద్ అబ్దుల్ రహీమ్, మహమ్మద్ ఇషాక్ లు సోహైల్ ను ద్విచక్ర వాహనంపై అబ్దుల్ కరీమ్ ట్రేడర్స్ దగ్గరకు తీసుకెళ్లి కత్తులతో పొడిచి చంపారు. ప్రధాన సూత్రధారి సయ్యద్ అర్షద్ చెప్పినట్లుగా నిందితులు వినాయక్ నగర్ కళ్ల కాంపౌండ్ పక్కన ఉన్న చెత్తకుప్ప వద్ద బట్టలు, కత్తులను కాల్చివేశారు. విచారణలో రాజేంద్రనగర్ డిసిపి, చంద్రాయణగుట్ట ఎసిపి ఆదేశాలతో మైలార్ దేవ్ పల్లి పోలీసులు రంగంలోకి దిగారు. ఘటన స్థలం నుండి రెండు పిడి లేని కత్తులు, ఒక కత్తి, ఫోన్లను స్వాధీనం చేసుకున్నారు. ప్రధాన నిందితుడు అర్షద్ పై గతంలో పదమూడు కేసులు, రహీమ్ పై రెండు కేసులు ఉన్నట్లు తెలిసింది. సెప్టెంబర్ ఆరున మధ్యాహ్నం మూడు గంటలకు ముగ్గురు నిందితులను పోలీసులు అరెస్ట్ చేశారు.

## కాంగ్రెస్ 1000 రోజుల పూర్తిగ విఫలపాలన పడకేసిన పారిశుధ్యం

**మాడుగుల పల్లి :** బిఆర్ఎస్ పార్టీ కార్యనిర్వహక అధ్యక్షులు కేటీఆర్ పిలుపుమేరకు నల్గొండ మాజీ శాసనసభ్యులు కంచర్ల భూపాల్ రెడ్డి ఆదేశాల మేరకు పల్లెల విధ్వంసం పడకేసిన పారిశుధ్యం పై ఆదివారం మాడుగుల పల్లి మండలం చెరువుపల్లి గ్రామపంచాయతీ ఆఫీస్ ముందు ధర్నా కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ గడ్డం కరుణాకర్ రెడ్డి,విలేకరుల సమావేశం లో మాట్లాడుతు కాంగ్రెస్ 1000రోజులలో పల్లెటూర్లలో చేసింది ఏమిలేదని గ్రామ పంచాయతిలు ఎటువంటి అభివృద్ధి నోచుకోలేదని రెడ్డి పారిశుధ్యం పూర్తిగా విఫలమైన్దన్నారు. ఈ కార్యక్రమం లో మాజీ సర్పంచ్ గడం కర్ణాకర్ రెడ్డి యూత్ అధ్యక్షులు చెరుకుపల్లి రాజు,బుర్రి మల్లారెడ్డి,అలంపల్లి రమేష్, కట్ట శివారెడ్డి,రేముడాల నాగేందర్, వేముల వీరబాబు,పాల్వాయి మధు అంజయ్య పర్వతాలు తదితరులు పాల్గొన్నారు.






## సైబర్ నేరాల ఛేదనలో ప్రతిభ.....

### డిటెక్టివ్ ఇన్‌స్పెక్టర్ పి. రమేష్ కు డీసీపీ రివార్డుఅందజేత...

**క్రైమ్ మిర్రర్ సైబరాబాద్:** సైబర్ నేరాల కేసులను సమర్ధవంతంగా ఛేదించడంలో ప్రతిభ కనబరిచిన డిటెక్టివ్ ఇన్‌స్పెక్టర్ పి. రమేష్ ను సైబరాబాద్ డీసీపీ (అడ్మిన్) అభినందించి రివార్డు అందజేశారు. సైబరాబాద్ కమిషనరేట్ పరిధిలో నమోదైన సైబర్ క్రైమ్ కేసుల దర్యాప్తులో మంచి పనితీరు కనబరిచినందుకు గాను ఆయనకు ఈ రివార్డు లభించింది. సైబరాబాద్ పోలీస్ కమిషనరేట్ కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో డీసీపీ (అడ్మిన్) చేతుల మీదుగా రివార్డును అందజేశారు.

## శిరీష హత్య ఘటనపై ప్రైమ్ కేర్ ఆసుపత్రి ముందు జనసేన ధర్నా

### శిరీష హత్య జరిగిన ఆసుపత్రి యాజమాన్యంపై చర్యలు తీసుకోవాలని జనసైనికుల డిమాండ్...!

### రెండు రోజుల్లో హాస్పిటల్ సీజ్ చేయకపోతే పెద్దఎత్తున పోరాటం చేస్తాం: అల్లాడి తనీష్



**మహేశ్వరం ప్రతినిధి(క్రైమ్ మిర్రర్):** మహేశ్వరం నియోజకవర్గం తుక్కుగూడలో గిరిజన యువతి వూకే శిరీష దారుణ హత్య ఘటనలో న్యాయం చేయాలని డిమాండ్ చేస్తూ ప్రైమ్ కేర్ ఆసుపత్రి ముందు జనసేన పార్టీ ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. శిరీష హత్య జరిగిన ఆసుపత్రి యాజమాన్యంపై చర్యలు తీసుకోవాలని జనసైనికులు నినాదాలు చేశారు. జనసేన నాయకుల ప్రధాన డిమాండ్లుశిరీష హత్య జరిగిన ప్రైమ్ కేర్ ఆసుపత్రిని తక్షణమే సీజ్ చేయాలి,ఆసుపత్రి యాజమాన్య నిర్లక్ష్యంపై సమగ్ర విచారణ జరపాలి, నిందితుడికి చట్టప్రకారం కఠిన శిక్ష విధించాలి,శిరీష కుటుంబానికి ప్రభుత్వం న్యాయం చేసి తగిన సహాయం అందించాలి. ఈ సందర్భంగా జనసేన నాయకులు అల్లాడి తనీష్ మాట్లాడుతూ.."రెండు రోజుల్లో హాస్పిటల్ ను సీజ్ చేయకపోతే జనసేన పార్టీ పక్షాన పెద్ద ఎత్తున పోరాటం చేస్తాం. శిరీషకు న్యాయం జరిగే వరకు మా పోరాటం ఆగదు అని హెచ్చరించారు. ఈ ధర్నా కార్యక్రమంలో జనసేన తెలంగాణ రాష్ట్ర అధికార ప్రతినిధి ప్రేమ్ గాంధీ, నాయకులు శ్రీకాంత్, రాజు నాయక్ తో పాటు పలువురు జనసైనికులు పాల్గొన్నారు.

## పద్మశాలి యువజన సంఘం నూతన అధ్యక్షులుగా సూరపల్లి గణేష్ నేత

**యాదాద్రి భువనగిరి :-** యాదాద్రి భువనగిరి జిల్లా సంస్థాన్ నారాయణపురం మండల కేంద్రం పద్మశాలి యువజన సంఘం నూతన అధ్యక్షులుగా సురపల్లి గణేష్ నేత ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పద్మశాలి యువజన సంఘం అభివృద్ధికై నిరంతరం కృషి చేస్తానని యువజన సంఘం ఆధ్వర్యంలో చేనేత కార్మికులకు పద్మశాలి కుల బాంధవులకు ఆయన శక్తివంతున కృషి చేస్తానని చెప్పారు. ఈ కార్యక్రమంలో అఖిల భారత పద్మశాలి రాజకీయ విభాగం అధ్యక్షులు,మాజీ జెడ్పిటిసి బొల్లా శివశంకర్,బిజెపి నాయకులు వంగర రఘు,చేనేత సహకార సంఘం డైరెక్టర్ దువ్వ విజయలక్ష్మి అంజయ్య,వార్డ్ నెంబర్ సురపల్లి వెంకటేష్ గర్దాస్ రాఘవేంద్ర,,విడం సాయి కిషోర్ నేత,సింగం కృష్ణ, దువ్వ నవీన్,తదితరులు,పాల్గొన్నారు.

## నాడు మౌనం.. నేడు విమర్శలా?

### గాదరి కిషోర్‌పై బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు సైదులు ఫైర్



మిర్యాలగూడ క్రైమ్ మిర్రర్, సెప్టెంబరు 6: అధికారంలో ఉన్నప్పుడు గత ప్రభుత్వ వైఫల్యాలపై నోరు మెదపకుండా.. ఇప్పుడు అధికారం కోల్పోయిన తర్వాత కాంగ్రెస్ ప్రభుత్వం, పార్టీ నాయకులపై విమర్శలు చేయడం ఏమిటని మిర్యాలగూడ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు తలకొప్పుల సైదులు మాజీ ఎమ్మెల్యే గాదరి కిషోర్‌ను ప్రశ్నించారు. గత పదేళ్ల పాలనలో ఇచ్చిన హామీలను నెరవేర్చని బీఆర్ఎస్ ప్రభుత్వాన్ని అప్పట్లో ఎందుకు నిలదీయలేదని ఆయన ప్రశ్నించారు. సైదులు ఆదివారం మాట్లాడుతూ.. తెలంగాణ ప్రజలకు అనేక హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చిన గత ప్రభుత్వం వాటిని అమలు చేయకుండా రాష్ట్రాన్ని అప్పుల ఊబిలోకి నెట్టిందని ఆరోపించారు. దళితుడిని ముఖ్యమంత్రిని చేస్తామని చెప్పి ఆ హామీని అమలు చేయకపోయినా, దళితులకు మూడెకరాల భూమి, డబుల్ బెడ్‌రూమ్ ఇళ్ల హామీలు నెరవేరకపోయినా అప్పట్లో కిషోర్ ఎందుకు ప్రశ్నించలేదని నిలదీశారు.

**ఇప్పుడే ఎందుకు విమర్శలు?**

కేసీఆర్ ప్రభుత్వంలో దళితులకు తగిన ప్రాధాన్యం కల్పించకపోయినా ప్రశ్నించని కిషోర్.. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత దళితుల సంక్షేమం గురించి మాట్లాడటం రాజకీయంగా ఆశ్చర్యకరంగా ఉందన్నారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి నేతృత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వం ఉప ముఖ్యమంత్రి సహా పలువురు దళిత ఎమ్మెల్యేలకు మంత్రి పదవులు కల్పించిందని తెలిపారు. మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం వంటి పథకాలను కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తోందని సైదులు పేర్కొన్నారు. రాష్ట్రంలోని గ్రామాల్లో ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణంతో మార్పు కనిపిస్తోందన్నారు. ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను చూసి ఓర్వలేక కేటీఆర్, గాదరి కిషోర్, గుంతకండ్ల జగదీశ్‌రెడ్డి విమర్శలు చేస్తున్నారని ఆరోపించారు.

**కార్యకర్తల సహనాన్ని పరీక్షించొద్దు**

కాంగ్రెస్ పార్టీ, ప్రభుత్వం, ఎమ్మెల్యేలపై వ్యక్తిగత విమర్శలు చేయడం మానుకోవాలని సైదులు సూచించారు. హద్దుమీరి వ్యాఖ్యలు చేస్తే కాంగ్రెస్ కార్యకర్తలు తగిన రీతిలో రాజకీయంగా సమాధానం చెబుతారని హెచ్చరించారు. రాబోయే రోజుల్లో ప్రజలే తమకు తగిన రాజకీయ సమాధానం చెబుతారని అన్నారు. కార్యక్రమంలో మాజీ మండల కాంగ్రెస్ అధ్యక్షులు కాకునూరి బసవయ్యగౌడ్, బుచ్చిరెడ్డి, యువజన కాంగ్రెస్ నాయకుడు దైద సురేష్ పాల్గొన్నారు.

## పసి ప్రాణానికి 'హెల్పింగ్ హ్యాండ్స్' అండ.. రూ.1.16 లక్షల ఆర్థిక సాయం



**పెద్దపెల్లి జిల్లా క్రైమ్ మిర్రర్, సెప్టెంబర్ 6: న్యూస్:** ఆపదలో ఉన్నవారికి అండగా నిలుస్తూ మానవత్వానికి ప్రతిరూపంగా సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్న కమాన్‌పూర్ హెల్పింగ్ హ్యాండ్స్ మరోసారి తన సేవా స్ఫూర్తిని చాటుకుంది. మండలంలోని జూలపల్లి గ్రామానికి చెందిన బర్ల రమేష్ కుమార్తె మచ్చ సుమాంజలి--స్వామి దంపతుల నాలుగు నెలల కుమారుడు తీవ్రమైన మూర్ఛలతో బాధపడుతూ హైదరాబాద్‌లోని రెయిన్‌బో ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నాడు. చిన్నారి వైద్య ఖర్చులకు సుమారు రూ. 14 లక్షలు అవసరమవుతాయని వైద్యులు సూచించడంతో కుటుంబం ఆర్థిక ఇబ్బందుల్లో చిక్కుకుంది. చిన్నారి పరిస్థితిని తెలుసుకున్న హెల్పింగ్ హ్యాండ్స్ అధ్యక్షుడు నారగోని సతీష్ ఆధ్వర్యంలో సభ్యులు స్పందించి రూ. 1,16,000 ఆర్థిక సాయం సమకూర్చారు. ఈ మొత్తాన్ని ఆదివారం కమాన్‌పూర్ సర్పంచ్ రంగు సత్యనారాయణ గౌడ్, జూలపల్లి బీఆర్ఎస్ నాయకుడు పోలుదాసరి సాయి, లైన్స్ క్లబ్ అధ్యక్షుడు సానా రామకృష్ణారెడ్డి చేతుల మీదుగా చిన్నారి కుటుంబ సభ్యులకు అందజేశారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ.. ఆపదలో ఉన్న కుటుంబానికి అవసరమైన సమయంలో ఆర్థిక చేయూత అందించడం అభినందనీయమన్నారు. హెల్పింగ్ హ్యాండ్స్ అధ్యక్షుడు నారగోని సతీష్ సేవా దృక్పథంతో ముందుకు సాగుతూ, దాతలు మరియు సేవాభావం ఉన్నవారిని ఒక వేదికపైకి తీసుకొచ్చి నిరుపేదలకు అండగా నిలుస్తున్నారని కొనియాడారు. పసి ప్రాణాన్ని కాపాడేందుకు అందించిన రూ. 1.16 లక్షల సాయం ఆ కుటుంబానికి కేవలం ఆర్థిక సహాయం మాత్రమే కాదని, క్లిష్ట సమయంలో కొండంత ధైర్యాన్ని ఇచ్చిన మానవతా చేయూత అని పేర్కొన్నారు. ఇటువంటి సేవా కార్యక్రమాలకు సమాజంలోని ప్రతి ఒక్కరూ తమ వంతు సహకారం అందిస్తే మరెన్నో కుటుంబాలకు అండగా నిలవవచ్చన్నారు. ఈ కార్యక్రమంలో కమాన్‌పూర్ ఉప సర్పంచ్ మహమ్మద్ రఫీక్, హెల్పింగ్ హ్యాండ్స్ సభ్యులు మెడగోని విజయ్ గౌడ్, మహమ్మద్ ముస్తాక్, మల్యాల విజయ్ గౌడ్, గుర్రం లక్ష్మిమల్లు, గరిగంటి విష్ణు, మహమ్మద్ అజ్గర్, జూపాక భాను, దయ్యాల రాజు, సయ్యద్ నజీబ్, ఈరగోని సాయి, మంథని వినయ్, నల్లెల్లి ఈశ్వర్, నారగోని ప్రశాంత్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

Printed, Published and Edited by Makam Gangadhar, H.No. 11-13-1100, Dwarakanagar Colony, Saroornagar, Ranga Reddy Dist. 500 035. T.S. Owned by Makam Gangadhar and Printed at MGR Publications, H.No. 11-13-1100, Dwarakanagar Colony, Saroornagar, Ranga Reddy Dist. 500 035. T.S. Editor & Managing Director: Makam Gangadhar +919393446188, RNI No. APTEL/2012/45151.